

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా





సంపుటి - 06 | సంచిక 344 | ఎడిటర్ : బరిగెల శివ | సోమవారం 10, నవంబర్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్






# అధికారం అశాశ్వతం!



అధికారం అంధకారం లాంటిది

వెలుగును చూపిస్తూనే చీకటిలోనికి నెట్టేస్తుంది

ఉన్నప్పుడు సాగించుకుంటాం
లేనప్పుడు బాధపడతాం

అధికార వ్యవస్థ ఎవరికి తొత్తుగా మారి పనిచేస్తుంది

గతంలో పని చేసిన అధికారులే నేడు పనిచేస్తున్నారు

గతంలోని ప్రభుత్వాలు ఇప్పుడు ప్రతిపక్షాలు

ప్రస్తుత ప్రభుత్వాలు గతంలో ప్రతిపక్షాలు

ప్రస్తుత సీఎం గతంలో అణిచివేయబడ్డారు

గతంలోని ప్రభుత్వ నేతలు ప్రస్తుతం అణిచివేయబడుతున్నారు

ప్రభుత్వ అధికారుల పనితీరులో ఎన్నో వ్యత్యాసాలు కనబడుతున్నాయి

ప్రభుత్వాలకు వంతపాడడం మినహాయిస్తే ప్రజలకు సేవ చేసింది లేదు : డాక్టర్ బరిగెల శివ

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

తెలుగు రాష్ట్రాల్లో రాజకీయ పరిణామాలు ఎప్పటికప్పుడు మారిపోతున్నాయని డాక్టర్ బరిగెల శివ అభిప్రాయపడ్డారు. అధికారంలో ఉన్న పార్టీలకు గానీ, ప్రభుత్వాలకు వంతపాటుగా వ్యవహరిస్తుండడం ప్రభుత్వ అధికారులు పనితీరుగా పెట్టుకోవడం తెలుగు ప్రజలకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. ప్రభుత్వాల మార్పులతోపాటు రాజకీయ నాయకుల కక్షసాధింపు చర్యలు ఎక్కువగా సాగుతున్నాయని దానివల్ల ప్రభుత్వాల పనితీరు కన్నా వ్యక్తిగత కక్ష తీరు ఎక్కువైపోవడంతో రాజకీయ పార్టీల పనితీరు ప్రజలకు ఏమాత్రం అర్థం కాకుండా పోతుందని తీవ్రంగా మండిపడ్డారు. ప్రజల

- మిగతా 2లో..



డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్





## కేటీఆర్ ప్రచారం ఐటెం సాంగ్ లా ఉంది

సీఎం రేవంత్ రెడ్డి సెటైర్ 5

## నష్టపోయిన ప్రజలకు సహాయం చేరేలా చూడాలి: మంత్రి పొన్నం ప్రభాకర్ 2

# బరితెగిస్తున్న "భూ"కబ్జాదారులు

భూకబ్జాదారుల చేతి నుండి రక్షణ కల్పించండి

తెలంగాణ రాష్ట్ర జాగృతి అధ్యక్షురాలికి ముస్లిం పట్టాదారుల మొర

భట్టిని శ్రీనివాసరావు బరితెగించి కబ్జాలు చేస్తున్నాడు

పోలీస్, రెవెన్యూ అధికారులు అతని కబ్జాలపై ఏమాత్రం చర్యలు చేపట్టడం లేదు

బెదిరిస్తున్నాడు, దాడులు చేస్తున్నాడు, కేసులు పెట్టిస్తున్నాడు, అక్రమ నిర్మాణాలు, కాంపౌండ్ కడుతున్నాడు

అక్రమంగా భూకబ్జాలు చేయాలంటే ఇంతలా బరితెగించాలా

మున్సిపల్ అనుమతులకు విరుద్ధంగా బిల్డింగులు కట్టాడు, దానికి బాధ్యులు ఎవరు

కబ్జా భూమిలో నిర్మించిన ఇండ్లకు కాగితాలు ఎక్కడ ఉన్నాయి

కాంగ్రెస్ నేత భట్టి శ్రీను కబ్జాలకు ప్రధాన కారణమంటున్న ముస్లిం పట్టాదారులు






హన్మకొండ జై భీమ్ న్యూస్:-

బరితెగిస్తున్న భూకబ్జాదారులు భట్టిని శ్రీనివాసరావు, భట్టిని వేణుగోపాలరావుల బలవంతపు భూకబ్జాల బారి నుండి విముక్తి కల్పించండి అంటూ తెలంగాణ రాష్ట్ర జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు గుండ్ల సింగారం సర్వే నంబర్ 1/1 పట్టాదారులైన ముస్లింలు ఆదివారం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్‌లో కలిసి నేరుగా వారి గోడును వినిపించుకుంటూ లిఖితపూర్వకమైన వినతి పత్రం సమర్పించి భూకబ్జాదారుల బారి నుండి రక్షణ కల్పించాలని కోరినట్లు తెలుపుతున్నారు. ముస్లిం పట్టాదారులు జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు సమర్పించిన వినతిపత్రంలోని అంశాలను పరిశీలించగా కాంగ్రెస్ నేత భట్టి శ్రీను సహకారంతో అతని సోదరులు భట్టిని శ్రీనివాసరావు, భట్టిని వేణుగోపాలరావు, ఇతర కుటుంబ సభ్యులైన యల్ల స్రవంతి, ఎం భారతి ముస్లింల పట్టా భూమి గుండ్ల సింగారం సర్వే నంబర్ 1/1 ఖాళీ స్థలంలో చేస్తున్న దౌర్జన్యపు భూకబ్జాల నుండి వారి కుటుంబాలకు, వారి భూమికి రక్షణ కల్పించుట కోరినట్లు తెలిపారు. వినతి పత్రం సమర్పించిన వారిలో సయ్యద్ అన్వర్ హుల్ హక్, సయ్యద్

- మిగతా 3లో..

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

## అమెరికాలో జరిగిన AAPI గవర్నింగ్ బాడీ సమావేశంలో పాల్గొన్న తెలంగాణ జర్నలిస్టు ఫోరమ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాచర్ల కుమారస్వామి




**సాన్ ఫ్రాన్సిస్కో జై భీమ్ (అమెరికా)**

తెలంగాణ జర్నలిస్టు ఫోరమ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాచర్ల కుమారస్వామి గారు అమెరికన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజీషియన్స్ ఆఫ్ ఇండియన్ ఆరిజిన్ (AAPI) గవర్నింగ్ బాడీ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశం సాన్ ఫ్రాన్సిస్కోలోని హిల్టన్ హొూనర్ హొటల్‌లో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భారత మూలాల వైద్యులు, జర్నలిస్టులు, సామాజిక నాయకులు పాల్గొని వైద్య రంగంలోని ప్రస్తుత పరిస్థితులు, ఆరోగ్య సేవల విస్తరణ, భారతీయుల ఆరోగ్య అవగాహనపై విస్తృతంగా చర్చించారు. తెలంగాణ జర్నలిస్టు ఫోరమ్ తరఫున పాల్గొన్న మాచర్ల కుమారస్వామి గారు మీడియా పాత్ర, భారత–అమెరికా వైద్య సహకారాల బలోపేతం, సామాజిక ఆరోగ్య అవగాహన పెంపుపై తన అభిప్రాయాలను వెల్లడించారు. సమావేశం అనంతరం, పాల్గొన్న ప్రతినిధులకు గుర్తుగా సన్మానాలు నిర్వహించారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## పోలీసు సేవలో నిజాయితీకి ప్రతీక

### వైద్య మిత్రుల ఘన సత్కారం




**హైదరాబాద్ (జై భీమ్ న్యూస్)**

ఒస్మానియా మెడికల్ కాలేజ్ 1980 బ్యాచ్ (OSMECOS 80) మాజీ విద్యార్థులు కర్ణాటక రాష్ట్ర మాజీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డా. పి. రవీంద్రనాథ్ గారిని ఘనంగా సత్కరించారు. వైద్య విద్యార్థిగా ప్రారంభమైన ఆయన జీవన ప్రయాణం, దేశ సేవలో అచంచల నిబద్ధతతో సాగిందని కార్యక్రమ నిర్వాహకులు అభిప్రాయపడ్డారు. వైద్య రంగానికి చెందని పోలీసు సేవల్లోనూ నిజాయితీ, అంకితభావం, సమానత్వం, సేవా దృక్పథం అనే విలువలను నిలబెట్టిన ఆదర్శ అధికారి అని ప్రశంసించారు. సమాజ సేవలో అగ్రగామిగా, ప్రజల మన్ననలు పొందిన డా. రవీంద్రనాథ్ గారి సేవలను గుర్తిస్తూ ఈ సత్కారం నిర్వహించడం పట్ల సహ విద్యార్థులు గర్వంగా పేర్కొన్నారు. వైద్యులు, సహచరులు, స్నేహితులు హాజరై ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

## సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి

**జై భీమ్ న్యూస్ (హైదరాబాద్, నవంబర్ 9)**




సైబర్ నేరాలపై ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి సూచించారు. ఫోన్ కాల్స్, సోషల్ మీడియా, ఆన్‌లైన్ లావాదేవీల ద్వారా సైబర్ నేరగాళ్లు కొత్త పద్ధతుల్లో మోసాలు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. డిజిటల్ డేటా సేకరించి టార్గెట్ చేయడం ఆందోళనకరమని పేర్కొన్నారు. హైదరాబాద్ సిటీ పోలీస్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన సైబర్ క్రైమ్ అవేర్‌నెస్ కార్యక్రమంలో డీజీపీ శివధర్ రెడ్డి, సీపీ సజ్జనార్ పాల్గొన్నారు. సైబర్ అవేర్‌నెస్ కార్యక్రమం కాంపెయిన్‌గా కాకుండా ఉద్యమంగా మలచాలని సూచించారు. మహిళలు, వృద్ధులు, గృహిణులు ప్రధాన టార్గెట్ అవుతున్నారని, యువకులు, ఉద్యోగులు, రిటైర్డ్ వ్యక్తులు కూడా పాల్గొనాలని పిలుపునిచ్చారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో 24 గంటలు పెట్రోలింగ్ నిర్వహిస్తోందని, గత ఏడాదితో పోలిస్తే ఈ సంవత్సరం సైబర్ మోసాల కేసులు తగ్గేలా చర్యలు తీసుకున్నామని వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా అవగాహన కార్యక్రమాలు విస్తరించనున్నట్లు తెలిపారు.

# అధికారం అశాశ్వతం

మొదటి పేజీ తరువాయి

బాగోగులు పట్టించుకోవాల్సిన ప్రభుత్వాలు గతంలో ఆయా నాయకులు ఎదుర్కొన్న గడ్డుకాలాల దృష్ట్యా, సమస్యల పర్వం దృష్ట్యా వాటన్నిటిని దృష్టిలో పెట్టుకొని నేడు పరిపాలన కొనసాగిస్తున్నట్లుగా ఉందని దానివల్ల కేవలం రాజకీయ వైరుధ్యాలు మాత్రమే పెరిగిపోతాయని ప్రజలకు అది ఏ మాత్రం మంచిది కాదని గుర్తు చేశారు. గత పది సంవత్సరాలుగా పనిచేసిన ప్రభుత్వ అధికారులు గత ప్రభుత్వాలకు ఎంతో విధేయతను పనిచేసి చూపిస్తున్నట్లుగానే కాకుండా ప్రస్తుత అధికారంలో ఉన్న పార్టీ నేతలను అరెస్టులతో పాటు క్రిమినల్ కేసులతోపాటు పలు విధాల కక్ష సాధింపు చర్యలకు పాల్పడిన విధానమే నేడు కొనసాగుతుందని గతంలోని ప్రతిపక్ష నేతలు నేడు ప్రభుత్వ నేతలుగా మారిపోవడంతో ఒక్కసారి వ్యవస్థలలోని అధికారులు పాలనపరంగా యూటర్న్ తీసుకున్నారని అంతకుముందు గౌరవించిన నేతలందరినీ ఒక్కసారిగా పగబట్టడం మొదలుపెట్టారని అన్నారు. కొన్ని సందర్భాల్లో నైతే ప్రభుత్వ నియమాలను పక్కనపెట్టి అక్రమంగా దాడులు నిర్వహిస్తున్న తీరు సమాజానికి ఏమాత్రం మంచిది కాదన్నారు. ప్రభుత్వ పక్షమైన ప్రతిపక్షమైన ప్రజల మేలుకొరకు మాత్రమే పని చేయాలి కానీ ప్రభుత్వాలకు వ్యతిరేకంగా మాట్లాడుతున్న వ్యక్తులపై గాని నాయకులపై గాని కక్షలతో కూడిన అక్రమ కేసులు పెట్టకూడదన్నారు. ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి గత ప్రభుత్వంలో విచక్షణ రహితంగా అణిచివేయబడినారని దానివల్ల ఎంతో పోరాట యోగ్యతతో ప్రభుత్వాన్ని గెలిపించుకున్నారని గుర్తు చేస్తూ ఆత్మబలిదానాల సాక్షిగా కక్ష సాధింపు చర్యలకు పాల్పడబోమని కాంగ్రెస్ ప్రభుత్వంలోని అందరు నేతలు ముక్తకంఠంతో హామీలు ఇచ్చిన సందర్భాలు ఎన్నో ఉన్నప్పటికీనీ ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అణచివేత గత ప్రభుత్వానికి కన్నా పైపెచ్చుగా ఉందని గుర్తు చేశారు. ప్రభుత్వాలపై విమర్శలు ప్రశంసలు ఎప్పుడూ కొనసాగే వినని వాటిని పెద్దగా పట్టించుకోవాల్సిన అవసరం లేనప్పటికిని ప్రభుత్వ పెద్దలు ప్రజల మధ్యకు వెళ్లి సేవ చేయాల్సి వచ్చిన ప్రతి సందర్భంలో అలసత్వాన్ని ప్రదర్శిస్తున్నారని గుర్తు చేశారు. మొన్నటికి మొన్న తెలుగు రాష్ట్రాలు భయంకరమైన వర్ష ప్రభావంతో దెబ్బతిన్నప్పటికీ తీవ్రంగా నష్టపోయిన వర్షపాత బాధితులను ఆదుకోవాల్సిన ప్రభుత్వాలు ఇంకా ఆర్థిక సహాయం అందించడంలో అంటి ముట్టనట్టుగా వ్యవహరిస్తుండడం వల్ల ప్రభుత్వాల పట్ల బాధితులకు తీవ్రమైన వ్యతిరేకత పెరుగుతుందని అన్నారు. అంత పెద్ద తుఫాను ప్రభావం ఇంకా ఆర్థిక నష్టాన్ని లెక్కగట్టే పనిలోనే ప్రభుత్వాలు ఉన్నాయంటే ప్రజాసేవ పట్ల ఎంతటి అలసత్వాన్ని ప్రదర్శిస్తున్నారో అర్థమైపోతుందన్నారు. ప్రభుత్వాలు చేస్తున్న కక్షపూరిత రాజకీయాల పట్ల ప్రభుత్వాలకు ప్రతిపక్షాలకు మధ్య తీవ్రమైన వైరుధ్యాలు ఏర్పడుతున్నాయని అవి కక్షలుగా మారి కక్ష సాధింపు చర్యలుగా ముందుకు సాగుతూ ప్రభుత్వాల ఉనికిని ప్రభుత్వాల సామర్థ్యాన్ని ప్రభుత్వాల సాంద్రతను ఒక్కసారిగా దెబ్బకొడుతున్నాయన్నారు. ఇరు రాష్ట్రాల్లో పెరిగిపోతున్న తీవ్రమైన హక్కుల వల్ల అన్ని రకాల నిత్యవసరాల రేట్లతో పాటు పలు రకాల ప్రభుత్వాల రుసుములకు సంబంధించిన రేట్లు పెరిగిపోతున్నాయని వాటివల్ల ప్రజల జీవన విధానం చూడలేని దయనీయమైన స్థితిలోనికి నెట్టివేయబడుతున్నాయన్నారు. ఇప్పటివరకు తెలుగు రాష్ట్రాల్లో జరిగిన అభివృద్ధిలో గాని జరగవలసిన అభివృద్ధి కొండంత ఉందన్నారు. ప్రజలు ఇంకా నష్టపోతున్నారు అంటే వాటికి కారణం ప్రభుత్వాల అసమర్థత పాలనలతో పాటు ప్రభుత్వ అధికారులు తీవ్ర అవినీతికి పాల్పడడమేనన్నారు. ఏ ప్రభుత్వ వ్యవస్థలో చూసిన అవినీతి తిమింగళాలు కోకొల్లలుగా తయారవుతున్నారని ఆలాంటి అధికారులకు ప్రభుత్వాలపై ఏమాత్రం గౌరవం లేదని ఏమాత్రం భయం లేదని వాటితో పాటు వృత్తిపట్ల ఏమాత్రం చిత్తశుద్ధి లేదని స్పష్టంగా తేలిపోతుందన్నారు. కొంతమంది అధికారులు ఉన్నతమైన అధికార హొదాలను అనుభవిస్తూ ఉన్నదికారకాల పరిమితులతో కూడిన పదవులతో ఆయా వ్యవస్థలను అంధకారంలోనికి నెట్టువేస్తున్నారని అన్నారు. అధికారంలోనికి వస్తున్న పార్టీలు ప్రభుత్వాలని ఏర్పరచుకొని ప్రతిపక్షాలపై ఒక్కసారిగా విరుచుకుపడుతూ అనేక రకాల నిర్బంధం కేసులను అన్యాయం కేసులను అక్రమ కేసులను బనాయిస్తూ ప్రజలు అనుభవించాల్సిన అభివృద్ధి ఫలాలను అధికారంలో ఉన్న నాయకులు అనుభవిస్తూ ప్రజల జీవితాల పట్ల పట్టింపు లేకుండా ఉంటున్నారని తీవ్రంగా విమర్శించారు. ప్రజలకు మంచి చేయాలనే ఆలోచన ఎవరికైతే ఉంటుందో వాళ్లంతా ప్రజల కోసం నిస్వార్థమైన సేవలు నిస్వార్థమైన త్యాగాలు చేస్తారని అలాంటి నాయకులను ప్రజలు ఎప్పుడు గౌరవించుకుంటారన్నారు. ఊహకందని అంచనాలతో ప్రభుత్వాల పదవీ కాలాలను పెంచుకుంటూ పోతూ ఫలనా కాలం వరకు మేము ప్రభుత్వంలో ఉంటామని ఒక్కానంచి చెబుతుండడం ఒక రకంగా చెప్పాలంటే రాజకీయ ఆశతో పాటు దుర్బుద్ధి లాంటిదని అన్నారు. మనుషుల జీవితాలకే శాశ్వతం లేనప్పుడు అశాశ్వతమైన అధికారాల కోసం వెంపర్లాడుతూ కాల పరిమితులను తీసుకొని ప్రభుత్వాలు కొనసాగిస్తామని, అధికారాలు కొనసాగిస్తామని భ్రమల్లో ఉంటుండడం అశాశ్వతమైన పదవుల కోసం ఆరాటపడుతున్నట్లుగా ఉందన్నారు. తెలుగు రాష్ట్రాల్లో పోలీసు వ్యవస్థను అడ్డం పెట్టుకొని ప్రజల హక్కులను ప్రతిపక్షాల హక్కులను వ్యవస్థల హక్కులను పూర్తిగా నశింప చేస్తున్నారని ప్రభుత్వం అనేది కేవలం ఏకపక్ష నిర్ణయాలతో నడిపించబడే వ్యవస్థ కాదని అన్ని హక్కులతో అన్ని హంగులాలతో సర్వ మతాలకు సర్వ కులాలకు సర్వ రాజకీయ పార్టీలకు సమాన హక్కులను కల్పించే విధంగా ప్రభుత్వాల పరిపాలనలు ఉండాలని సూచించారు. రాజకీయ అధికార పదవులు అనేటివి నీటి బుగ్గ లాంటివి అని ఎప్పుడు ఉంటాయో ఎప్పుడు పోతాయో వాటికే తెలియదన్నారు. కష్టపడి సంపాదించుకున్న అధికారాలు నాయకుల వ్యక్తిత్వాన్ని బట్టి అధికారుల వ్యక్తిత్వాన్ని బట్టి మాత్రమే ఎంత కాలం వరకు కొనసాగించబడాలో తెలియజేస్తాయన్నారు. బలవంపు పొత్తిళ్లతో, బలవంతపు రాజకీయపు సామర్థ్యంతో బలవంతపు అధికార దుర్వినియోగంతో రాజకీయంలో కొనసాగుతున్న ఏ అధికార ప్రభుత్వాల వల్లనైనా ప్రజాస్వామ్యం పూర్తిగా నాశనం అవ్వడమే కాకుండా ప్రజల బాగోగులకు పూర్తిగా నష్టం జరుగుతుందని అన్నారు. అధికారంలో ఉన్నంతవరకు మనోడా పగోడా ఇరు వర్గాలకు చెందిన వాడ అనే తారతమ్య భేదం లేకుండా అంతా కలిసికట్టుగా ఉంటూ ప్రజల యోగక్షేమాల కొరకు, ప్రజల రక్షణ కొరకు ప్రజల అభివృద్ధి కొరకు ప్రయాసపడుతూ కష్టపడాలని సూచించారు. అధికారం అనేది ఎవరికి సొంతం కాదని కాలా అనుకూలమైన పరిస్థితులను బట్టి ప్రభుత్వాలు మార్పులు జరుగుతుండడం అనివార్యమని అలాంటి సందర్భంలో అశాశ్వతమైన పదవుల కోసం ఆరాటపడకూడదని గుర్తించాలన్నారు.

## టీ.ఎన్.జి.ఓస్ స్థలం కబ్జా చేయాలని చూస్తే ఊరుకునేది లేదు: ఆకుల రాజేందర్

**జై భీమ్ న్యూస్ (హన్మకొండ)**



టీఎన్‌జీవోస్ కాలనీ వంద ఫీట్ల రోడ్‌లోని వెంకటేశ్వర స్వామి గుడి ఎదురుగా గల టీఎన్‌జీవోస్ యూనియన్‌కు సంబంధించిన విలువైన స్థలాన్ని కొంతమంది కబ్జా చేయుటకు ప్రయత్నాలు చేస్తున్నారని, అలాంటి వారి ఆటలు కొనసాగనివ్వబోమని టీఎన్‌జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఒక ప్రకటనలో హెచ్చరించారు. 1982లో ప్రైవేట్ వ్యక్తుల నుండి పట్టా స్థలాన్ని కొనుగోలు చేసి లేఅవుట్, అప్రూవల్‌తో ప్లాట్లుగా మార్చి టీ.ఎన్.జి.ఓస్ కాలనీగా ఏర్పాటు చేసి ఉద్యోగులకు అందించినట్లు పేర్కొంటూ, నియమ నిబంధనల ప్రకారం కొంత స్థలాన్ని పార్కులకు, టీ.ఎన్.జి.ఓస్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు ఖాళీగా ఉంచినట్లు తెలిపారు. అందులో భాగంగా వెంకటేశ్వర స్వామి గుడి ఎదురుగా గల రెండు వేల గజాల స్థలం టీఎన్‌జీవోస్ యూనియన్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు వదిలివేయబడినట్లు, ఆర్థిక సహాయం కొరకు ప్రభుత్వానికి వినతి పత్రాలు అందించగా ఆర్‌డీఓ, ఎమ్మార్వో ఈ స్థలం టీఎన్‌జీవోస్ యూనియన్ కమ్యూనిటీ హాల్ కొరకే కేటాయించబడినట్లు సర్టిఫైడ్ చేసి ప్రభుత్వానికి పంపినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం నుండి నిధులు విడుదల కాగానే ఈ స్థలంలో టీ.ఎన్.జి.ఓస్ యూనియన్ భవన కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేయుటకు చూస్తుండగా కొంతమంది బోర్ వేసి, ఇంకొంతమంది గ్రంథాలయాన్ని అర్ధరాత్రి కూల్చివేసినట్లు, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కబ్జాదారుల నుండి టీఎన్‌జీవోస్ యూనియన్ స్థలాన్ని కాపాడాలని ముఖ్యమంత్రి, జిల్లా కలెక్టర్, స్థానిక శాసనసభ్యులకు వినతి పత్రాలు ఇస్తున్నామని, ఈ స్థలం వైపు ఎవరు కన్నెత్తి చూసినా సహించేది లేదని కబ్జాదారులను హెచ్చరించారు. వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు. కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ, ఎవరైనా స్థలం జోలికి వస్తే ఉద్యోగులు చట్టరీత్యా చర్యలకు పూనుకుంటారని హెచ్చరించారు.

## కాలువలో కొట్టుకుపోయిన లారీ డ్రైవర్ శ్రీకాంత్

**మంచిర్యాల, నవంబర్ 9 (జై భీమ్ న్యూస్):**

మంచిర్యాల జిల్లా రాజీవ్‌నగర్‌కు చెందిన ఈటె శ్రీకాంత్ అనే లారీ డ్రైవర్ విషాదకర రీతిలో మృతి చెందాడు. చెన్నై నుండి లోడుతో బయలుదేరిన శ్రీకాంత్, గరిడేపల్లి మండలం మర్రికుంట వద్ద సాగర్ ఎడమ కాలువ సమీపంలో లారీ నిలిపి అన్నం వండుకున్నాడు. తర్వాత తోటి డ్రైవర్లు, క్లీనర్లతో కలిసి కాలువ ఒడ్డున కాళ్లు, చేతులు కడుక్కుంటుండగా తనకు ఈత వచ్చు అని చెబుతూ నీటిలోకి దూకిన శ్రీకాంత్ క్షణాల్లోనే కాలువ ప్రవాహానికి కొట్టుకుపోయాడు. సహచరులు వెంటనే ఈ విషయాన్ని పోలీసులకు, స్థానికులకు తెలియజేశారు. గాలింపు చర్యలు ప్రారంభించగా ఇప్పటివరకు శ్రీకాంత్ ఆచూకీ లభించలేదు. స్థానికులు, పోలీసులు కలిసి గాలింపు పనులు కొనసాగిస్తున్నారు.

## నష్టపోయిన ప్రజలకు సహాయం చేరేలా చూడాలి: మంత్రి పొన్నం ప్రభాకర్




**జై భీమ్ న్యూస్ (హన్మకొండ)**

మిచాంగ్ తుఫాన్ నష్టం అంచనాల కోసం వ్యవసాయ అధికారులు క్షేత్ర స్థాయిలో రైతుల పొలాలను సందర్శించి పక్కా నివేదిక తయారు చేయాలని, ఒక్క నష్టపోయిన రైతు కూడా మిగలకుండా ప్రతి ఒక్కరినీ కవర్ చేయాలని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. నిర్ణీత నమూనాలో తుఫాన్ నష్ట అంచనా నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బీ రోడ్లు ఎంత మేరకు మరమ్మతులకు గురయ్యాయనే అంశాలను క్షేత్ర స్థాయి పరిశీలన చేసి పూర్తి ఆధారాలతో నివేదిక సిద్ధం చేయాలని, తాత్కాలిక మరమ్మత్తులు, శాశ్వత మరమ్మత్తులకు ఎంత వ్యయం అవుతుందో అంచనాలతో సహా వివరాలు సమర్పించాలని తెలిపారు. విద్యుత్ శాఖకు సంబంధించి దెబ్బతిన్న పోల్స్, ట్రాన్స్‌ఫార్మర్ వివరాలు అందించాలని అన్నారు. నీటిపారుదల శాఖ పరిధిలో దెబ్బతిన్న చెరువులు, కాల్వలు, నీటి వనరుల వివరాలు సమర్పించాలన్నారు. ఇతర నిర్మాణాలు, దెబ్బతిన్న ఇండ్ల సంఖ్య, చనిపోయిన పశువులు, గొర్రెలు, పౌల్ట్రీ తదితర వివరాలను పక్కాగా తయారు చేసి నష్టపోయిన ప్రజలకు సహాయం చేరేలా చూడాలని మంత్రి ఆదేశించారు.

## భద్రకాళి అమ్మవారిని దర్శించిన సినీ హీరో రాజ్ తరుణ్


**వరంగల్, నవంబర్ 9 (జై భీమ్ న్యూస్):**



తెలంగాణ ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ భద్రకాళి దేవస్థానంలో ఆదివారం సినీ హీరో రాజ్ తరుణ్ భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు ఆలయ సూపరింటెండెంట్, ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్ ఓరుగంటి పూర్ణ, తోనుపునూరి వీరన్న పాల్గొన్నారు. అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి అర్చకుల ఆశీర్వచనం స్వీకరించారు. ఈ సందర్భంగా హీరో రాజ్ తరుణ్ మాట్లాడుతూ, కాకతీయుల ఆరాధ్య దైవం అయిన ఓరుగల్లు భద్రకాళి అమ్మవారిని దర్శించుకోవడం నాకు ఎంతో ఆనందం కలిగించిందని, ఆలయ సిబ్బంది, డైరెక్టర్ గార్ల ఆతిథ్యానికి హృదయపూర్వక ధన్యవాదాలు అని తెలిపారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ అర్చకులు ఆయనకు అమ్మవారి తీర్థప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా భక్తులు హీరో రాజ్ తరుణ్‌తో ఫోటోలు దిగేందుకు పోటీపడ్డారు.

# బరితెగిస్తున్న "భూ"కబ్జాదారులు

మొదటి పేజీ తరువాయి


శ్రీయుత గౌరవనీయులైన తెలంగాణ రాష్ట్ర జాగృతి అధ్యక్షురాలు శ్రీమతి కల్వకుంట్ల కవిత గారికి నమస్కరించి వ్రాయునది.

విషయం:- కాంగ్రెస్ నేత భట్టి శ్రీను,సహకారంతో అతని సోదరులు బట్టిని శ్రీనివాసరావు బట్టిని వేణుగోపాలరావు,మరియు యెల్ల స్రవంతి ఎం భారతి, మా పట్టా భూమి గుండ్ల సింగారం సర్వేనెంబర్ 1/1 ఖాళీ స్థలంలో చేస్తున్న దౌర్జన్యపు భూకబ్జాల నుండి మాకు మా కుటుంబాలకు మా భూమి కి రక్షణ కల్పించుట కొరకు వినతి.

మేము అనగా సయ్యద్ అన్వర్ హుల్ హక్,సయ్యద్ అజీమ్ హుల్ హక్,సయ్యద్ ఖలీల్ హుల్ హక్,సయ్యద్ మునీమ్ హుల్ హుక్,సయ్యద్ సమీ హుల్ హక్,సయ్యద్ మాసుమ ఫర్వీన్ తండ్రి లేట్ ఇసాన్ హుల్ హక్,ఇంటి నెంబర్ 54-1-194 గుండ్ల సింగారం గ్రామం,హన్మకొండ,(మండలం జిల్లా)వాస్తవ్యులను మీతో చేయు మనవి.

మాకు ఉండబడిన వంశపారంపర్య స్థిరాస్తి పట్టాభూమి సర్వేనెంబర్ 1/1 లో గల సుమారు రెండు ఎకరాల ఖాళీ స్థలాన్ని అకారణంగా, దౌర్జన్యంగా,క్రూరంగా కబ్జాలకు పాల్పడుతూ మమ్మల్ని మా కుటుంబ సభ్యుల్ని మానసికంగా ఆర్థికంగా శారీరకంగా వేధింపులకు గురి చేయడమే కాకుండా మాపై మా కుటుంబ సభ్యులపై ఎస్సై బొజ్జ రవీందర్ చే అక్రమంగా క్రిమినల్ కేసులు పెట్టిస్తూ మమ్మల్ని క్రూరంగా చిత్రీకరించే కుట్రలు పన్నుతున్నారు.

రాష్ట్ర రెవెన్యూ భూ కొలతల కార్యాలయాల అధికారులతో పాటు జిల్లా కలెక్టర్ జెసి ఆర్డిఓ ఎమ్మార్వోల నివేదికలు పట్టదారులమైన మాకు సంపూర్తిగా అనుకూలంగా ఉత్తర్వులు ఉన్నప్పటికిని వాటిని ఏమాత్రం పట్టించుకోకుండా విషయ సూచికలో తెలుపబడిన వ్యక్తులు రెవెన్యూ మున్సిపల్ అధికారుల సహకారంతో మా పట్టా భూమిని పూర్తిగా కబ్జా చేస్తున్నారు.పై వ్యక్తులు చేస్తున్న కబ్జా భూములకు హైకోర్టు జిల్లా కోర్టులో వాళ్లే వేసుకున్న పలు కేసులు పెండింగ్లో ఉన్నప్పటికీ కోర్టుల అనుమతులు వెలువడక ముందే మాకు తీవ్ర అన్యాయం చేస్తూ మా పట్టాభూమి ఖాళీ స్థలాన్ని కబ్జాలు చేస్తున్నారు.

దయామయురాలైన మీరు మాపై కనికరంతో మాకు మా పట్ట భూమికి రక్షణ కల్పిస్తూ సహకరించగలరని విన్నవించుకుంటూ మాకు కావలసినన్ని భూహక్కుల ఆధారాలు ఉన్నప్పటికీ ఎలాంటి రాజకీయ పోలీస్ మున్సిపల్ అధికారుల సహకారం లభించడం లేదు మీరే మా కుటుంబ పెద్దదిక్కుగా మాకు న్యాయం చేయాలని దీన మనసుతో వేడుకుంటున్నాం.

అక్రమంగా నిర్మించిన ఇండ్లను,కాంపౌండ్ వాలును కూల్చివేయుట కొరకు సహాయం చేయగలరు.

ఇట్లు దీన మనసుతో
గుండ్ల సింగారం ముస్లిం వాసులు.
1) Ibrahim 2) Syed 3) Azam 4) Masoolla 5) Jamile
ఫోన్ నెంబర్స్:- 9700328133, 9494282472


అజీమ్ హుల్ హక్, సయ్యద్ ఖలీల్ హుల్ హక్, సయ్యద్ మునీమ్ హుల్ హక్, సయ్యద్ సమీ హుల్ హక్, సయ్యద్ మాసూమ్ ఫర్వీన్ తండ్రి లేట్ ఇసాన్ హుల్ హక్, ఉమ్మడి కుటుంబంలోని మహిళలందరూ ఇంటి నంబర్ 54-1-194 గుండ్ల సింగారం గ్రామం, హన్మకొండ (మండలం, జిల్లా) వాస్తవ్యులు జాగృతి అధ్యక్షురాలితో చేసిన మనవి. వారికి ఉండబడిన వంశపారంపర్య స్థిరాస్తి పట్టాభూమి సర్వే నంబర్ 1/1లో గల సుమారు రెండు ఎకరాల ఖాళీ స్థలాన్ని అకారణంగా, దౌర్జన్యంగా, క్రూరంగా కబ్జాలకు పాల్పడుతూ మమ్మల్ని, మా కుటుంబ సభ్యుల్ని మానసికంగా, ఆర్థికంగా, శారీరకంగా వేధింపులకు గురి చేయడమే కాకుండా ముస్లిం పట్టాదారులైన కుటుంబ సభ్యులపై ఎస్సై బొజ్జ రవీందర్ చే అక్రమంగా క్రిమినల్ కేసులు పెట్టిస్తూ ముస్లిం పట్టాదారులను క్రూరంగా చిత్రీకరించే కుట్రలు పన్నుతున్న వారందరిపై కఠినమైన చర్యలు తీసుకొనుటకు సహకరించాలని వేడుకున్నారు. రాష్ట్ర రెవెన్యూ భూ కొలతల కార్యాలయాల అధికారులతో పాటు జిల్లా కలెక్టర్, జెసి, ఆర్డిఓ, ఎమ్మార్వోల నివేదికలు పట్టాదారులమైన మాకు సంపూర్ణంగా అనుకూలంగా ఉత్తర్వులు ఉన్నప్పటికీ వాటిని ఏమాత్రం పట్టించుకోకుండా భట్టిని శ్రీనివాసరావు, భట్టిని వేణుగోపాలరావులు చేస్తున్న భూ కబ్జాలకు పోలీస్, మున్సిపల్ అధికారుల సహకారం దండిగా లభిస్తుండడంతో మా పట్టా భూమిని పూర్తిగా కబ్జా చేస్తున్నారని. అదే పనిగా సదరు భూ కబ్జాదారులు చేస్తున్న కబ్జా భూములకు హైకోర్టు, జిల్లా కోర్టులలో వారే వేసుకున్న పలు కేసులు పెండింగ్‌లో ఉన్నప్పటికీ కోర్టుల తుది తీర్పులు వెలువడక ముందే వారి సోదరుడు కాంగ్రెస్ నేత భట్టి శ్రీను అండతో భూకబ్జాల వీరంగం సృష్టిస్తూ పట్టాదారులకు తీవ్ర అన్యాయం చేస్తూ పట్టాదారుల పట్టాభూమిలోని ఖాళీ స్థలాన్ని కబ్జాలు చేస్తున్నారని వినతి పత్రంలో పేర్కొన్నారు. దయామయురాలైన తెలంగాణ రాష్ట్ర జాగృతి అధ్యక్షురాలు ముస్లింలపై కనికరంతో వారి పట్టా భూమికి రక్షణ కల్పిస్తూ సహకరించగలరని విన్నవించుకుంటూ పట్టా భూమికి సంబంధించిన భూహక్కుల ఆధారాలు సంపూర్ణంగా ఉన్నప్పటికీ ఎలాంటి రాజకీయ, పోలీస్, మున్సిపల్ అధికారుల సహకారం లభించడం లేదని మీరే మా కుటుంబ పెద్దదిక్కుగా మాకు న్యాయం చేయాలని దీన మనసుతో వేడుకుంటున్నామని తెలిపారు. అక్రమంగా నిర్మించిన ఇండ్లను, కాంపౌండ్ వాల్‌ను కూల్చివేయుట కొరకు సహాయం చేయాలని ముస్లిం పట్టాదారులు కోరినట్లు తెలిపగా. పట్టాదారులు సమర్పించిన ఫైల్ ఆధారాలను క్షుణ్ణంగా పరిశీలించి తన స్థాయిలో తప్పకుండా చర్యలు తీసుకునే విధంగా సహాయం అందిస్తానని ముస్లిం కుటుంబ పట్టాదారులకు అత్యంత గౌరవప్రదమైన హోదాలో సంకల్పంతో కూడిన సహాయ సానుభూతిని తెలిపిన జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు ముస్లిం పట్టాదారులు ధన్యవాదాలు తెలిపారు. లాంటి కరుడుగట్టిన కబ్జాలను కచ్చితంగా నియంత్రించాలని ఇట్టి బలవంతపు కబ్జాల వెనుక ఎంతటి వారున్నా వదిలిపెట్టే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. హన్మకొండ నడి సెంటర్‌లో ఇంతటి బరితెగింపు దౌర్జన్య కబ్జాలు జరుగుతుండగా పోలీస్, మున్సిపల్ అధికారులు ఏ విధంగా సహకరిస్తున్నారో ప్రజలకు జవాబుదారీతనంతో కూడిన సమాధానం చెప్పాలని కల్వకుంట్ల కవితగా డిమాండ్ చేశారు. రాష్ట్ర జాగృతి ఆధ్వర్యంలోని ప్రత్యేక టీం ముస్లిం పట్టాదారులదైన భూమిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాల కబ్జాలపై పోరాటాలు చేసైన ముస్లిం పట్టాదారులకు న్యాయం చేస్తామని అందరి సమక్షంలో హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ముస్లిం పట్టాదారులకు ధైర్యం చెప్పి రక్షణ కల్పిస్తానని హామీ ఇవ్వడం పట్ల ముస్లిం పట్టాదారులు కాస్తైన ఊపిరి పీల్చుకొని బాధను దిగమించుకున్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పట్టాదారులతో పాటు రాష్ట్ర జాగృతి ముఖ్య నేతలందరూ పాల్గొన్నారు.




## పబ్లిసిటీ అసిస్టెంట్లు (వీడియో కెమెరామెన్, ఫోటోగ్రాఫర్) ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన పని చేయుటకు దరఖాస్తుల ఆహ్వానం: కలెక్టర్ డాక్టర్ సత్య శారద

జై భీమ్ న్యూస్ (వరంగల్)

వరంగల్ జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో ఒక పబ్లిసిటీ అసిస్టెంట్ (వీడియో కెమెరామెన్), ఒక పబ్లిసిటీ అసిస్టెంట్ (ఫోటోగ్రాఫర్) ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన 31 మార్చి 2026 వరకు పని చేయుటకు ఆసక్తి, అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద నేడు ఒక ప్రకటనలో తెలిపారు. పబ్లిసిటీ అసిస్టెంట్ (వీడియో కెమెరామెన్) కొరకు గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుండి ఏదైనా డిగ్రీ అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, ఏపీ/తెలంగాణ స్టేట్ బోర్డు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ ద్వారా జారీ చేసిన సినీ ఫోటోగ్రఫీ అర్హత ఉన్నవారికి మొదటి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపారు. అదే విధంగా పబ్లిసిటీ అసిస్టెంట్ (ఫోటోగ్రాఫర్) కొరకు గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుండి ఏదైనా డిగ్రీ అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, కాలేజ్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ నుండి ఫోటోగ్రఫీలో డిప్లొమా లేదా ఏదైనా గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుండి జర్నలిజం లో డిప్లొమా అర్హత గల వారికి మొదటి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు వరంగల్ జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో ఈ నెల 12 బుధవారం సాయంత్రం 5.00 గంటల లోగా విద్యార్హతల జిరాక్స్ కాపీలు జత చేసి తమ దరఖాస్తును సమర్పించాలని, ఎంపికైన అభ్యర్థులకు నెలకు 27 వేల 130 రూపాయలు వేతనం చెల్లించబడుతుందని కలెక్టర్ ప్రకటనలో తెలిపారు.


తెలంగాణ ప్రభుత్వము
ఉపాధి కల్పన మరియు శిక్షణా శాఖ

జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయం,
వరంగల్ జిల్లా

తేది :- 07.11.2025

జాబు మేళ పత్రిక ప్రకటన

ఉమ్మడి వరంగల్ జిల్లా లోని నిరుద్యోగ యువతీ యువకులకు తెలియ జేయునది ఏమనగా Pay tm ZEPTO, BLINKIT, REDISOLVE, TATA ELECTRONICS, CCD Companys ,తేది11.11.2025(మంగళవారం) రోజున ములుగు రోడ్ ప్రభుత్వ ఐ.టి.ఐ క్యాంపస్ వద్ద ఉన్న జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయం, నందు జాబ్ మేళా(Private Jobs) నిర్వహిస్తున్నము . ఈ సదవకాశాన్ని 18 సం: నుండి 34 : సంవత్సరాల మధ్య గల SSC/ Inter/ degree నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ జిల్లా ఉపాధి కల్పన అధికారి బి.సాత్విక, గారు తెలిపినారు .

కంపెనీ పేరు విద్యార్హతలుమరియు వివరములు

| Sl. No | NAME OF THE COMPANY | job Role | Salary | Male | AGE | Qualification | Job Location | Remarks |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | Pay tm Company | sales Officers | Rs.18500/- | Male | 18-35 | SSC & Above | Warangal Hanumakonda Kazipet | Bike , Mobile Must |
| | | Sr.Sales Officers | Rs.22500/- | | | | | |
| | | IGL (Sales Manager) | Rs.32500/- | | | | | |
| 2 | ZEPTO Company | PICKER /PACKER | Rs.14229/- TAKE HOME + P.F + ESIC | Male Female | 18-34 | SSC& ABOVE | Allover A.P & TELANGANA | |
| 3 | BLINKIT Company | PICKER/ PACKER | Rs.12500/- TAKE HOME + P.F + ESIC | Male Female | 18-34 | SSC& ABOVE | ALLOVER AP & TS | |
| 4 | REDISOLVE Company | CUSTOMER SUPPORT EXECUTIVE (NON-VOICE PROCESS) | 15K (FOR EXP CANDIDATES – UP TO 18K TO 20K TO 22K | Male Female | 18-34 | Any GRADUATION | PAN INDIA | MUST HAVE LAPTOP WITH UPDATED TECHNOLOGIES + WIFI) |
| 5 | TATA ELECTRONICS Company | WORK FROM OFFICE | 14000/- TAKE HOME + PF + ESIC + FOOD + ACCOMODATION | Female | 18-34 | Inter/ & ABOVE | BANGALORE | |
| 6 | CCD Company | CAFÉ STAFF | 14K TAKE HOME + P.F +ESIC | Male Female | 18-34 | Any GRADUATION | HYD / VIZAG / NELLORE/ BHIMAVARAM | |

అర్హత మరియుఆసక్తి గల ఉమ్మడి వరంగల్ జిల్లా నిరుద్యోగ యువకులు తమ బయోడాటా లేదా రెస్యూములతో పాటు, విద్యార్హత సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపిలతో ఉదయం11:00 గం. నుండి మధ్యాహ్నం 2 గం. వరకు తేది11.11.2025(మంగళవారం) రోజున VENUE:DISTRICT EMPLOYMENT EXCHANGE WARANGAL GOVT ITI (Boys) Mulugu Road ,Hanumakonda జరుగు జాబ్ మేళాకు హాజరు కావలసిందిగా కోరుతున్నారు.

జిల్లా ఉపాధి కల్పనా అధికారి,
District Employment Officer
WARANGAL

దిని ప్రతి శ్రీయుత ఉప సంచాలకులు ,జిల్లా పౌర సంభందాల శాఖ అధికారి కార్యాలయం ,వరంగల్ జిల్లా గారికి సమర్పిస్తున్న అన్ని దిన పత్రికలలో ప్రకటించుట కు కోరనైనది

## వృత్తి విద్యతో ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలి

**హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ. వెంకట్ రెడ్డి**

జై భీమ్ న్యూస్ (హనుమకొండ)




వృత్తి విద్యలో శిక్షణ పొందిన యువతీ యువకులకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల మర్కజీ వారు తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్ష సౌజన్యంతో ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాల హనుమకొండలో ఆదివారం జాబ్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి ఎ. వెంకట్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఇంజనీరింగ్ చదవడం ద్వారా మాత్రమే కాకుండా వృత్తి విద్యలను అభ్యసించడం ద్వారా కూడా యువత నైపుణ్యాలను పెంచుకొని ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పొందవచ్చని తెలిపారు. వివిధ ప్రైవేట్ కంపెనీలు ప్రభుత్వ పాఠశాలలో వృత్తి విద్యలను అభ్యసించే విద్యార్థుల కొరకు అవకాశాలను ఇచ్చి వారి నైపుణ్యాలను పెంపొందించుకునే విధంగా అవకాశాలు కల్పించాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంతో 2015 సంవత్సరం నుండి ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశపెట్టిన ఈ వృత్తి విద్యా కోర్సులు 2030 నాటికి అన్ని పాఠశాలలకు విస్తరించనున్నట్లు అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి తెలిపారు. ఈ జాబ్ మేళా ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ మర్కజీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.వి. రామారావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ 1200 మంది నిరుద్యోగ యువత ఆన్‌లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ప్రతి రాష్ట్రంలో సమగ్ర శిక్ష పరిధిలో వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో వృత్తి విద్యను అభ్యసించిన యువతీ యువకులకు ఈ జాబ్ మేళా ద్వారా ఉద్యోగాలు ఇవ్వడం కొరకు 24 ప్రైవేట్ కంపెనీలు ఇక్కడికి వచ్చాయని తెలిపారు. రాష్ట్ర వృత్తి విద్య కోఆర్డినేటర్ బి. నాగేశ్వరరావు మాట్లాడుతూ వృత్తి విద్యను అభ్యసించడం ద్వారా యువత తమ నైపుణ్యాలను పెంచుకొని స్వయం ఉపాధిని పొందవచ్చని, ప్రభుత్వం కూడా వృత్తి విద్యలను ప్రభుత్వ పాఠశాలల్లో ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎం.ఓ డాక్టర్ బి. మన్మోహన్, హనుమకొండ మండల విద్యాశాఖ అధికారి జి. నెహ్రూ నాయక్, ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు వి. జగన్నాథం, వివిధ ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, ఒకేషనల్ టీచర్స్, ప్రైవేట్ కంపెనీల ప్రతినిధులు, ఎన్‌సిసి క్యాడెట్లు, అధిక సంఖ్యలో ఉద్యోగార్థులు పాల్గొన్నారు. పాఠశాల ప్రాంగణం ఉద్యోగాల పర్వదినంగా కోలాహలంగా కనిపించింది. సాయంత్రం జరిగిన ముగింపు కార్యక్రమంలో వివిధ కంపెనీలకు ఎంపికైన 214 మందికి ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. ఉద్యోగాలు పొందిన వారు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో వృత్తి విద్యను అభ్యసించడమే ఈనాటి విజయానికి కారణమని పేర్కొన్నారు.

వచ్చిన కంపెనీల సంఖ్య: 24

రిజిస్ట్రేషన్ చేసుకుని జాబ్ మేళాలో పాల్గొన్నవారి సంఖ్య: 682

ఉద్యోగాలకు ఎంపికైనవైనవారి సంఖ్య: 214.




## టీఆర్ఎస్ అవినీతిపరులకు ఓట్లు వేస్తే రాష్ట్రం అధోగతి పాలవుతుంది: మాదాసి శ్రీధర్



జై భీమ్ న్యూస్ (ఆత్మకూర్)



టీఆర్ఎస్ నేతల మాయమాటలు నమ్మి ఓట్లు వేస్తే రాష్ట్రం మళ్లీ అధోగతి పాలవుతుందని పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ అన్నారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు యూత్ కాంగ్రెస్ సభ్యులతో కలిసి గత వారం రోజుల నుండి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మంత్రివర్యులు సీతక్క, అజారుద్దీన్ తోపాటు ఎమ్మెల్యేలు కే.ఆర్. నాగరాజు, కూడా చైర్మన్ ఇనగాల వెంకట్ రామిరెడ్డి, రాష్ట్ర మైనార్టీ సెల్ నాయకులతో కలిసి ఇంటింటి ముమ్మర ప్రచారం నిర్వహించారు. గత పది సంవత్సరాల క్రితం బీఆర్ఎస్ నేతల మాయమాటలు నమ్మి ఓట్లు వేసినందుకు రాష్ట్రాన్ని దోచుకుని ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా చేశారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి జరగాలంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితోనే సాధ్యమని అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికతో టీఆర్ఎస్ నేతలకు బుద్ధి వచ్చే విధంగా అఖండ మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుండి అనేక సంక్షేమ పథకాలను అర్హులైన పేదలకు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందని, గత పది సంవత్సరాల్లో కేవలం టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలే ప్రభుత్వ పథకాలను మింగారని, ఏ ఒక్క నిరుపేదకు సంక్షేమ పథకాలు అందలేదని ఆరోపించారు. జూబ్లీహిల్స్ రాష్ట్రానికి ఆదర్శంగా అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఈ ప్రచారంలో యూత్ నాయకులు ఎం. క్రాంతి, రామకృష్ణ, రేగుల రాజు, శీలం నరేష్, పాషా, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ధోనీ రికార్డు సమం చేసిన డికాక్

దక్షిణాఫ్రికా వికెట్ కీపర్-బ్యాటర్ క్వింటన్ డికాక్ అరుదైన ఘనత సాధించాడు. వన్డే క్రికెట్‌లో వికెట్ కీపర్‌గా అత్యధిక 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డులు గెలుచుకున్న భారత మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ ప్రపంచ రికార్డును సమం చేశాడు. పాకిస్థాన్‌తో ముగిసిన వన్డే సిరీస్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచినందుకు గాను డికాక్ ఈ పురస్కారాన్ని అందుకున్నాడు. రిటైర్మెంట్ తర్వాత తిరిగి అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టిన డికాక్, పాకిస్థాన్‌తో జరిగిన మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో సత్తా చాటాడు. ఓపెనర్‌గా బరిలోకి దిగి ఒక సెంచరీ, రెండు హాఫ్ సెంచరీలతో మొత్తం 239 పరుగులు చేశాడు. సిరీస్‌లో టాప్ స్కోరర్‌గా నిలిచినందుకు అతనికి 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డు లభించింది. ఇది డికాక్‌కు వన్డే కెరీర్‌లో ఏడో సిరీస్ అవార్డు కావడం విశేషం.

## పిల్లలకు చట్టాలపై అవగాహన అవసరం

**జడ్జి క్షమా దేశ్ పాండే, కే.యూ పాలకమండలి సభ్యులు డాక్టర్ అనితా రెడ్డి**






జై భీమ్ న్యూస్ (హన్మకొండ)

డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ హన్మకొండ ఆధ్వర్యంలో కాజీపేట పరిధిలోని టి.టి.డి భధిరుల పాఠశాలలో లీగల్ సర్వీస్ డే నిర్వహించారు. డాక్టర్ అనితా రెడ్డి అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ జడ్జి క్షమా దేశ్ పాండే, గౌరవ అతిథిగా కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు, అనురాగ్ సొసైటీ చైర్మన్ డాక్టర్ అనితా రెడ్డి, కాజీపేట సీఐ సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులు పలు చట్టాలపై విద్యార్థులకు అర్థమయ్యేలా అవగాహన కల్పించారు. జే.జే చట్టం, లీగల్ సర్వీస్ సెల్, చైల్డ్ లైన్, పోలీస్ విభాగం పై అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు చేసుకోరాదని, పిల్లలు ర్యాగింగ్‌కు పాల్పడితే చట్టపరమైన శిక్షలు తప్పవని, ర్యాగింగ్ మానసిక, శారీరక, ఎమోషనల్ గా లేదా ఇంకెలాగైనా ఇతరులను ఇబ్బంది పెట్టినా ర్యాగింగ్ కిందకే వస్తుందని, చెడు వ్యసనాలకు బానిసై మత్తు పదార్థాలకు బానిసలై ఎంతో మంది తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని వాటి బారిన పడవద్దని, పిల్లలు ఏ ఇబ్బందులు ఎదుర్కొంటున్న 1098 లేదా 100 కి లేదా డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీకి ఫిర్యాదు చేయాలని అతిథులు తెలియచేశారు. స్కూల్ ప్రిన్సిపాల్, డిసిపియు ప్రవీణ్, ఫాకల్టీ యాకయ్య, రమణ, పిల్లలు పాల్గొన్నారు. అనంతరం జడ్జి క్షమా దేశ్ పాండే, కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు డాక్టర్ అనితా రెడ్డి పాఠశాల ప్రాంగణం, వంటశాల, పిల్లలకు పెట్టే ఆహార నాణ్యత పరిశీలించారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# వృత్తి విద్యతో ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలి






అదనపు కలెక్టర్ ఎ. వెంకట రెడ్డి

**హనుమకొండ, నవంబర్ 9 (జై భీమ్ న్యూస్):**

వృత్తి విద్యలో శిక్షణ పొందిన యువతకు ఉపాధి అవకాశాలు మరింతగా లభించేలా ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతోందని జిల్లా అదనపు కలెక్టర్ మరియు జిల్లా విద్యాధికారి ఎ. వెంకట రెడ్డి తెలిపారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల మర్కజీ ఆధ్వర్యంలో, తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్ష సౌజన్యంతో హనుమకొండ ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాలలో జాబ్ మేళా నిర్వహించారు. ఈ మేళా ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రభుత్వ మర్కజీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.వి. రామారావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ, ఉద్యోగావకాశాల కోసం 1200 మంది నిరుద్యోగ యువత ఆన్‌లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, వారిలో ఎంపిక ప్రక్రియలో పాల్గొనడానికి 24 ప్రైవేట్ కంపెనీలు హాజరయ్యాయని తెలిపారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన అదనపు కలెక్టర్ ఎ. వెంకట రెడ్డి మాట్లాడుతూ, ఇంజనీరింగ్ లేదా డిగ్రీ చదవడం ద్వారా మాత్రమే కాకుండా వృత్తి విద్యలను అభ్యసించడం ద్వారా కూడా యువత తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని ఉపాధి అవకాశాలు పొందవచ్చని, 2015 నుంచి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంతో ప్రారంభమైన ఈ వృత్తి విద్యా కోర్సులు 2030 నాటికి అన్ని ప్రభుత్వ పాఠశాలలకు విస్తరించనున్నాయని వివరించారు. రాష్ట్ర వృత్తి విద్య కోఆర్డినేటర్ బి. నాగేశ్వరరావు మాట్లాడుతూ, వృత్తి విద్యను అభ్యసించిన యువత స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకోవచ్చని, ప్రభుత్వం కూడా పాఠశాల స్థాయిలో వృత్తి విద్యలను ప్రోత్సహిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి. మన్మోహన్, హనుమకొండ మండల విద్యాధికారి జి. నెహ్రూ నాయక్, పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు వి. జగన్నాథం, వివిధ ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, వృత్తి విద్య ఉపాధ్యాయులు, ప్రైవేట్ కంపెనీల ప్రతినిధులు, ఎన్‌సిసి క్యాడెట్లు, ఉద్యోగార్థులు పాల్గొన్నారు. పాఠశాల ప్రాంగణం మొత్తం ఉద్యోగాల పర్వదినంగా మారింది. సాయంత్రం జరిగిన ముగింపు కార్యక్రమంలో వివిధ కంపెనీల ద్వారా ఎంపికైన 214 మందికి నియామక పత్రాలు అందజేశారు. ఉద్యోగాలు పొందిన యువత ఆనందం వ్యక్తం చేస్తూ ప్రభుత్వ పాఠశాలలో వృత్తి విద్యను అభ్యసించడమే మా విజయానికి కారణమని పేర్కొన్నారు. జాబ్ మేళాలో కంపెనీల సంఖ్య 24, రిజిస్ట్రేషన్ చేసుకున్న అభ్యర్థులు 682, ఉద్యోగాలకు ఎంపికైన వారు 214.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్‌కే ప్రజల మద్దతు






**జై భీమ్ న్యూస్ (హైదరాబాద్)**

జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా వెంగళరావు నగర్ 99వ డివిజన్ పరిధిలోని 211, 212, 213, 214, 215, 216 బూతుల పరిధిలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు మాట్లాడుతూ, గత ఎంపీ ఎన్నికల్లో బీజేపీని గెలిపించేందుకు బీఆర్ఎస్ తెర వెనుక పనిచేసిందని, ఈ సారి కూడా బీజేపీకి లాభం చేకూర్చేందుకు ఇరు పార్టీలు కలిసి కాంగ్రెస్‌పై తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ఆరోపించారు. ప్రజలు ఈ మాయమాటలకు లోబడరని, జూబ్లీహిల్స్ ప్రజల ఆత్మవిశ్వాసం కాంగ్రెస్ పక్షాన స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. కాలనీలో నీటి, విద్యుత్ వైర్ల సమస్యలు ఉన్నాయని ప్రజలు తెలిపినట్లు, అభ్యర్థి గెలిచిన వెంటనే సమస్యలు పరిష్కరించే దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నవంబర్ 11న జరిగే ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి నవీన్ యాదవ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఇన్‌చార్జులు, కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

## డ్రోన్ కెమెరాలతో నిఘా హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి ఆర్.వి. కర్ణన్

**హైదరాబాద్, నవంబర్ 9 (జై భీమ్ న్యూస్):**




జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి ఆర్.వి. కర్ణన్ తెలిపారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 4,01,365 మంది ఓటర్లు ఉన్నారని, మొత్తం 58 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారని ఆయన వెల్లడించారు. జిల్లాలో 407 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా, వీటిలో 226 క్రిటికల్ స్టేషన్లుగా గుర్తించారని కర్ణన్ తెలిపారు. పోలింగ్ రోజు భద్రతను బలోపేతం చేయడానికి డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఈసారి పోలింగ్‌లో నాలుగు బ్యాలెట్ యూనిట్లు వినియోగిస్తున్నామని పేర్కొన్నారు. ఉప ఎన్నిక ప్రచారం ఆదివారం సాయంత్రం 6 గంటలతో ముగుస్తుందని, ఆ తర్వాత కూడా ప్రచారంలో పాల్గొంటే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. సోషల్ మీడియాలో ప్రచారం, బల్క్ మెసేజులు పంపడమూ నిషేధమని చెప్పారు. జూబ్లీహిల్స్‌లోని 139 ప్రాంతాల్లో డ్రోన్లతో పటిష్ఠమైన నిఘా కొనసాగుతుందని వెల్లడించారు. రేపు కోట్ల విజయ్‌భాస్కర్ రెడ్డి స్టేడియంలో ఎన్నికల సామగ్రి పంపిణీ చేస్తారని తెలిపారు. ఉప ఎన్నికల నిర్వాహణకు మొత్తం 2,060 మంది పోలింగ్ సిబ్బంది విధుల్లో పాల్గొననున్నారు.

## హసన్‌పర్తిలో విషాదం

కుటుంబ ఇబ్బందులతో ఆత్మహత్యకు పాల్పడ్డ ఘటన

**హసన్‌పర్తి, నవంబర్ 9 (జై భీమ్ న్యూస్):**

హసన్‌పర్తి మండలంలో విషాద ఘటన చోటుచేసుకుంది. మానసిక ఆవేదనతో ఒక వ్యక్తి పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసుల వివరాల ప్రకారం, హసన్‌పర్తి ప్రాంతానికి చెందిన కాతే తిరుపతి (41) ఎస్ఆర్ యూనివర్సిటీలో స్లోప్ సూపర్‌వైజర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. సుమారు 16 ఏళ్ల క్రితం కాతే అరుణ (32)ను వివాహం చేసుకున్నాడు. దంపతులకు కుమారుడు వరుణ్ (13), కుమార్తె వినిష (8) ఉన్నారు. ఇటీవల వర్షాల కారణంగా వారి పాత ఇల్లు గోడలు కూలిపోవడంతో కుటుంబం తాత్కాలికంగా మాచర్ల పద్మ ఇంటిలో అద్దెకు నివసిస్తోంది. కుటుంబ ఖర్చులు, పిల్లల చదువు, కొత్త ఇల్లు నిర్మాణం వంటి విషయాలపై ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న తిరుపతి మానసిక ఆవేదనలో ఉండేవాడు. శనివారం రాత్రి యథావిధిగా భోజనం చేసి నిద్రపోయిన తిరుపతి, అర్ధరాత్రి సమయంలో పురుగుమందు తాగి అపస్మారక స్థితిలో పడిపోయాడు. భర్త కనిపించకపోవడంతో భార్య అరుణ వెతికి చూసి, అపస్మారక స్థితిలో పడి ఉన్న భర్తను గుర్తించింది. వెంటనే ఇంటి యజమాని మాచర్ల పద్మ, ఆమె మనుమడు తరుణ్ సహాయంతో తిరుపతిని ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుజామున 2:35 గంటలకు ఆయన మరణించినట్లు వైద్యులు ప్రకటించారు. కుటుంబ సమస్యలు, ఆర్థిక ఇబ్బందుల కారణంగానే భర్త మానసికంగా కుంగిపోయి ఆత్మహత్యకు పాల్పడ్డాడని భార్య కాతే అరుణ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు హసన్‌పర్తి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వేలాదిగా తరలివచ్చిన పద్మశాలీలు

భక్తి, సాంస్కృతిక ఉత్సవాలకు వేదిక ఎర్రగట్టు



**జై భీమ్ న్యూస్ (హసన్‌పర్తి, నవంబర్ 9)**

హనుమకొండ జిల్లా హసన్‌పర్తి ఎర్రగట్టుగుట్ట శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో పద్మశాలి కుల బంధువుల ఆధ్వర్యంలో కార్తీక మాస సామూహిక వనభోజన మహోత్సవం ఘనంగా జరిగింది. వేలాదిగా తరలివచ్చిన పద్మశాలీలతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయి మార్కండేయ నినాదాలతో మారుమోగింది. భక్త మార్కండేయునికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు నిర్వహించగా, భక్తి శ్రద్ధలతో పద్మశాలీలు పాల్గొన్నారు. అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షులు కందకట్ల స్వామి, వరంగల్ మేయర్ గుండు సుధారాణి%-%గుండు ప్రభాకర్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పద్మశాలి జెండా ఆవిష్కరించి భారీ బైకు ర్యాలీని ఎర్రగట్టుగుట్ట నుండి ఎర్రగట్టు సర్కిల్ వరకు జెండా ఊపి ప్రారంభించారు. చేనేత మగ్గాలు, సాంప్రదాయ వేషధారణతో ర్యాలీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ముఖ్య అతిథులను శాలువాలతో సన్మానించి, మెమెంటోలు ప్రదానం చేశారు. చిన్నారుల ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు, మహిళల దాండియా ఆటలు, మెహందీ పోటీలు ఆకట్టుకున్నాయి. ఉత్తమ ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందజేశారు. మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ ఇలాంటి సామూహిక వనభోజనాలు సాంస్కృతిక సంప్రదాయాలకు ప్రతీక అని, వారసత్వాన్ని కాపాడుతూ ఐక్యతతో ముందుకు సాగితే సమాజ అభివృద్ధి సాధ్యమని అన్నారు. తొలిసారిగా హనుమకొండ జిల్లాలో ఇంత పెద్ద ఎత్తున వనభోజన కార్యక్రమం విజయవంతం కావడం గర్వకారణమని పేర్కొన్నారు. జాతీయ అధ్యక్షులు కందకట్ల స్వామి మాట్లాడుతూ పద్మశాలీలు ఐక్యతకు చిహ్నమని, సమాజంలో, రాజకీయ రంగంలో ముందుకు రావాలని, ఇలాంటి ఉత్సవాలు బంధుత్వాన్ని బలపరుస్తాయని అన్నారు. సాయంత్రం కార్తీక దీపారాధనతో మహోత్సవం ముగిసింది. పండుగ వాతావరణంలో ఉల్లాసంగా, ఉత్సాహంగా పద్మశాలీలు రోజంతా గడిపారు. ఈ కార్యక్రమంలో తవుటం ఝాన్సీ రాణి రవీందర్, బత్తుల రమేష్, గుండు ప్రభాకర్, వడ్నాల నరేందర్, బచ్చు ఆనందం, ఆడెపు రవీందర్, గడ్డం భాస్కర్, వైద్యం రాజగోపాల్, కేదాశి వెంకటేశ్వర్లు, దిడ్డి రమేష్, గోరంటాల రాజు, ఈగ మల్లేశం, కుసుమ సతీష్, సాంబారి సమ్మరావు, పోరాండ్ల కృష్ణ ప్రసాద్, కందికట్ల ప్రశాంత్, పులికంటి రాజేందర్, నల్ల సత్యనారాయణ, వెంగళ వేణుగోపాల్, పోరండ్ల రమేష్, సత్తూరి సంతోష్ రాజ్, కేదాశి రాకేష్, బేతి అశోక్, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వరల్డ్ కప్ పుణ్యమా అని... యువ పేసర్ క్రాంతి గౌడ్ తండ్రికి మళ్లీ పోలీసు ఉద్యోగం!

భారత మహిళా క్రికెట్ జట్టు 2025 ప్రపంచకప్ గెలవడంలో కీలక పాత్ర పోషించిన బౌలర్ క్రాంతి గౌడ్ కుటుంబానికి ఒక తీపి కబురు అందింది. ఆమె తండ్రి మున్నా సింగ్ గౌడ్‌ను తిరిగి పోలీస్ కానిస్టేబుల్‌గా నియమించనున్నట్లు మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ ప్రకటించారు. భోపాల్‌లో క్రాంతి గౌడ్‌కు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఆయన ఈ హామీ ఇచ్చారు. దాదాపు 13 ఏళ్ల క్రితం, 2012లో ఎన్నికల విధుల్లో జరిగిన ఒక పొరపాటు కారణంగా మున్నా సింగ్ తన ఉద్యోగాన్ని కోల్పోయారు. కూతురి అద్భుత ప్రదర్శన ఇప్పుడు ఆయన కోల్పోయిన గౌరవాన్ని తిరిగి తీసుకురానుంది. ఈ సందర్భంగా క్రాంతి తన కుటుంబం పడిన ఆర్థిక కష్టాలను గుర్తుచేసుకుంది. “ఒక్కోసారి తినడానికి తిండి కూడా ఉండేది కాదు. పక్కింటి వాళ్ల సాయంతోనే ఆకలి తీర్చుకునేవాళ్లం” అని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. తన తండ్రిని మళ్లీ పోలీస్ యూనిఫాంలో చూసి, గౌరవంగా పదవీ విరమణ చేయాలన్నదే తన కల అని చెప్పింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ మాట్లాడుతూ, “క్రాంతి తన ఆటతో దేశం గర్వపడేలా చేసింది. ఆమె తండ్రికి గౌరవం తిరిగి ఇవ్వడం సరైనదే” అని అన్నారు. దీంతో పాటు, క్రాంతి స్వగ్రామమైన ఛతర్‌పూర్‌లో ప్రపంచస్థాయి ప్రమాణాలతో ఒక స్టేడియం నిర్మిస్తామని కూడా హామీ ఇచ్చారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు శుభ్రంగా, తేమ తగ్గించి తీసుకురావాలి

జిల్లా వ్యవసాయ అధికారి శ్రీమతి అనూరాధ

**వరంగల్, నవంబర్ 9 (జై భీమ్ న్యూస్):**

ప్రస్తుత రబీ సీజన్‌లో వరి ధాన్యం కొనుగోలు కార్యక్రమం సజావుగా సాగేందుకు రైతులు నాణ్యత ప్రమాణాలను పాటించాలని జిల్లా వ్యవసాయ అధికారి అనూరాధ పిలుపునిచ్చారు. రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే ముందు ఇంటి వద్ద లేదా పొలం వద్ద బాగా ఎండబెట్టి, శుభ్రపరచి, చెత్త చెదారాలను తొలగించి తీసుకురావాలని ఆమె సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో స్వీకరించే వరి ధాన్యానికి కింది నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా ఉండాలని ఆమె తెలిపారు. తేమ శాతం 17 శాతం లోపు ఉండాలి, మట్టి పెల్లలు 1 శాతం లోపు, చెత్త చెదారము 1 శాతం లోపు, రంగు మారిన/మొలకెత్తిన ధాన్యం 5 శాతం లోపు, తాలు (బ్రోకెన్ గ్రేన్స్) 3 శాతం లోపు, ఇతర రకాల వడ్లు 6 శాతం లోపు. ఈ ప్రమాణాలకు లోబడి ఉన్న ధాన్యాన్నే కొనుగోలు కేంద్రాల్లో స్వీకరించనున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి అనూరాధ తెలిపారు. తేమ ఎక్కువగా ఉన్న ధాన్యాన్ని తీసుకువస్తే తిరస్కరణకు గురయ్యే అవకాశం ఉండడంతో రైతులు ముందుగానే జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు. రైతులు ధాన్యాన్ని నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఎండబెట్టి, శుభ్రంగా తీసుకురావడం ద్వారా ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా విక్రయించవచ్చని ఆమె పేర్కొన్నారు.

## వరంగల్‌లో నవంబర్ 11న ఉద్యోగ అవకాశాల కోసం జాబ్ మేళా

**వరంగల్, నవంబర్ 7 (జై భీమ్ న్యూస్):**

వరంగల్ జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో నిరుద్యోగ యువకులు, యువతుల కోసం ప్రత్యేక జాబ్ మేళా ఈ నెల నవంబర్ 11వ తేదీ (మంగళవారం) ఉదయం 11 గంటలకు హనుమకొండలోని ప్రభుత్వ ఐటీఐ (బాయ్స్), ములుగు రోడ్డులో నిర్వహించనున్నారు. జిల్ల ఉపాధి అధికారి మాట్లాడుతూ, ఈ జాబ్ మేళాలో అనేక ప్రైవేట్ కంపెనీలు పాల్గొని అర్హత ఉన్న అభ్యర్థులను ఎంపిక చేయనున్నాయని తెలిపారు. ఈ మేళాలో పేటీఎం, జెప్టో, బ్లింకిట్, రేడిసాల్వ్, టాటా ఎలక్ట్రానిక్స్, సీసీడీ వంటి ప్రముఖ సంస్థలు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నాయి. పేటీఎం కంపెనీలో సేల్స్ ఆఫీసర్లు, సీనియర్ సేల్స్ ఆఫీసర్లు, సేల్స్ మేనేజర్ పోస్టులకు నియామకాలు జరుగుతాయి. అభ్యర్థులు ఎస్ఎస్‌సి మరియు పై అర్హత కలిగి ఉండాలి. జెప్టో, బ్లింకిట్ కంపెనీలు పికర్/ప్యాకర్ పోస్టులకు 18 నుండి 34 సంవత్సరాల వయస్సు గల అభ్యర్థులను ఎంపిక చేయనున్నాయి. రేడిసాల్వ్ కంపెనీలో కస్టమర్ సపోర్ట్ ఎగ్జిక్యూటివ్ (నాన్ వాయిస్) పోస్టులకు, టాటా ఎలక్ట్రానిక్స్‌లో వర్క్ ఫ్రమ్ ఆఫీస్ ఉద్యోగాలకు, అలాగే సీసీడీ కంపెనీలో కేఫే స్టాఫ్ పోస్టులకు అవకాశాలు ఉన్నాయి. అభ్యర్థుల అర్హతల ప్రకారం రూ.12,000 నుండి రూ.32,000 వరకు జీతం లభించనుంది. అదనంగా పీఎఫ్, ఈఎస్ఐసి, ఫుడ్, వసతి సదుపాయాలు కూడా అందించబడతాయి. ఈ జాబ్ మేళాలో పాల్గొనదలచిన నిరుద్యోగులు తమ బయోడేటా, విద్యార్హత సర్టిఫికెట్లు, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలతో ఉదయం 11 గంటలకు సమయానికి వేదిక వద్ద హాజరుకావాలని జిల్లా ఉపాధి అధికారి సూచించారు. ఈ జాబ్ మేళా ద్వారా జిల్లాలోని నిరుద్యోగ యువతకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు లభించే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు.



# కేటీఆర్ ప్రచారం ఐటెం సాంగ్ లా ఉంది

### సీఎం రేవంత్ రెడ్డి సెటైర్

**హైదరాబాద్, నవంబర్ 9 (జై భీమ్ న్యూస్):**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో మంత్రి కేటీఆర్ చేస్తున్న విధానాన్ని సీఎం రేవంత్ రెడ్డి వ్యంగ్యంగా విమర్శించారు. కేటీఆర్ ప్రచారాన్ని సినీ నటి శ్రీలీల చేసిన ఐటెం సాంగ్‌తో పోల్చుతూ, కేటీఆర్ ప్రచారం కూడా ఆ ఐటెం సాంగ్‌లా ఉందని వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లోని ఓ హోటల్‌లో పాలన రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, కేటీఆర్ తన ప్రచారంలో ఎక్కడ చూసినా స్క్రీన్‌లు పెట్టి, వాటిల్లో నా స్పీచ్‌లు చూపిస్తూ ప్రచారం చేస్తున్నాడని, ఇలా చేసి తాము చేసిన పనులను కప్పిపుచ్చుకోలేరని అన్నారు. తదుపరి మాట్లాడుతూ, హైదరాబాద్‌లో తాగునీటి సమస్య వచ్చినప్పుడు కాంగ్రెస్ కృషితో కృష్ణా జలాలను నగరానికి తేవడం ద్వారా ప్రజల దాహార్తిని తీర్చామని, విద్యుత్ కొరత ఉన్నప్పటికీ జంట నగరాలకు నిరంతర విద్యుత్ సరఫరా చేయడం వల్లే పెద్ద కంపెనీలు హైదరాబాద్ వైపు మొగ్గు చూపాయని తెలిపారు. హైదరాబాద్ అభివృద్ధి వెనుక కాంగ్రెస్ పాత్రను గుర్తు చేస్తూ, హైదరాబాద్ గ్రోత్ కారిడార్ రూపకల్పన, మెట్రో ప్రాజెక్ట్ వంటి పథకాల వెనుక కాంగ్రెస్ నేత జైపాల్ రెడ్డి కృషి ఉందని గుర్తించాలని అన్నారు. దేశంలో పర్ క్యాపిటా ఆదాయం పరంగా రంగారెడ్డి జిల్లా మొదటి స్థానంలో నిలవడం కాంగ్రెస్ తీసుకున్న నిర్ణయాల ఫలితమన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులపై మాట్లాడుతూ, మేము 60 వేల కోట్ల మిగులు ఉన్న రాష్ట్రాన్ని అప్పగించామని, కానీ వారు పదేళ్లలో 8 లక్షల 11 వేల కోట్ల అప్పులతో మాకు రాష్ట్రాన్ని వదిలారని, ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై విమర్శిస్తూ, 1 లక్ష 87 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసినా ఒక్క ఎకరాకు కూడా నీళ్లు ఇవ్వలేకపోయారని, మా ప్రభుత్వంలో మాత్రం 2 కోట్ల 85 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి చేసి దేశంలోనే తెలంగాణను నంబర్ వన్‌గా నిలబెట్టామని పేర్కొన్నారు. కేసీఆర్,



కేటీఆర్‌లపై తీవ్ర విమర్శలు చేస్తూ, సొంత చెల్లిని, మాగంటి తల్లిని అవమానించిన వారు ప్రజలకు న్యాయం చేయగలరా అని, కెసీఆర్ ధ్రుతరాష్ట్రుడిలా వ్యవహరిస్తున్నారని, కేటీఆర్‌తో ఉండలేక ఫామ్‌హౌస్‌లో ఉంటున్నారని, అలాంటి కేటీఆర్‌తో కిషన్ రెడ్డి సావాసం ఎందుకు అని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేస్తూ, జూబ్లీహిల్స్ గెలవాల్సిందే అభివృద్ధి జరగాల్సిందే అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## మడికొండలో అక్రమంగా రేషన్ బియ్యం రవాణా, వ్యక్తి అరెస్ట్

**మడికొండ, నవంబర్ 9 (జై భీమ్ న్యూస్):**

మడికొండ14 పోలీసులు అక్రమ రేషన్ బియ్యం రవాణాపై దాడి చేసి ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటన ఆదివారం ఉదయం చోటుచేసుకుంది. వివరాల ప్రకారం, మడికొండ పోలీస్ స్టేషన్‌కు చెందిన హెడ్ కానిస్టేబుల్ జి. జయరాజ్ (హెచ్.సి -954), కానిస్టేబుల్ ఆర్. శ్రావణ్ (పీసీ -3088), ఎం.డి. నవీద్ (పీసీ -3342)లు ఉదయం 8 గంటలకు పై అధికారుల ఆదేశాల మేరకు పెట్రోలింగ్‌లో ఉన్నారు. ఉదయం 8.30 గంటల సమయంలో మెట్టుగుట్ట ఆర్చ్ వద్ద ఓ ఆటో డ్రైవర్‌ను అనుమానాస్పదంగా కనిపించడంతో ఆపి తనిఖీ చేయగా, అతడు పారిపోవడానికి ప్రయత్నించాడు. పోలీసులు వెంటాడి పట్టుకున్న తర్వాత విచారణలో అతను తన పేరు భూక్య శివ (20), లంబాడ, వృత్తి ఆటో డ్రైవర్, మెట్టుగుట్ట, మడికొండకు చెందినవాడని తెలిపాడు. అతను మడికొండ పరిసర ప్రాంతాల్లో తక్కువ ధరకు పీడీఎస్ (రేషన్) బియ్యం కొనుగోలు చేసి, ఎక్కువ ధరకు అమ్ముతూ లాభాలు పొందుతున్నట్టు ఒప్పుకున్నాడు. తన ఆటో (టిఎస్ 03 యూఎ 4306)లో మొత్తం 9 పాలిథిన్ సంచుల్లో 3 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం ఉన్నట్టు పోలీసులు గుర్తించారు. బియ్యం విలువ సుమారు రూ.6,000గా అంచనా వేశారు. పోలీసు అధికారులు బియ్యం, ఆటోను స్వాధీనం చేసుకొని, నిందితుడిపై చట్టపరమైన చర్యలు చేపట్టారు. మడికొండ ఎస్‌హెచ్‌ఓ పుల్యాల కిషన్ ఈ ఘటనపై పూర్తి నివేదిక అందుకొని, అక్రమ రేషన్ బియ్యం వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## కడిపికొండలో నిషేధిత పొగాకు ఉత్పత్తుల విక్రయం..వ్యక్తి అరెస్ట్

**మడికొండ, నవంబర్ 9 (జై భీమ్ న్యూస్):**

మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలో నిషేధిత పొగాకు ఉత్పత్తుల విక్రయం వెలుగులోకి వచ్చింది. పోలీసులు దాడి చేసి ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల సమాచారం ప్రకారం, హెడ్ కానిస్టేబుల్ బి. రాజు, కానిస్టేబుల్ డి. గోవర్ధన్, ఎం.డి. నవీద్ అలీలు నవంబర్ 6వ తేదీ మధ్యాహ్నం 12 గంటల సమయంలో పై అధికారుల ఆదేశాల మేరకు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, మధ్యాహ్నం 12:20 గంటల సమయంలో కడిపికొండ సుభాష్ బొమ్మ సమీపంలోని ఒక బేకరీలో ప్రభుత్వం నిషేధించిన పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం అందింది. తద్వారా పోలీసులు దామెరుప్పుల రవీందర్ అనే వ్యక్తి నిర్వహిస్తున్న బేకరీపై దాడి చేశారు. తనిఖీ సందర్భంగా ప్రభుత్వ నిషేధిత పొగాకు ఉత్పత్తులు స్వాధీనం చేసుకున్నారు. పంచుల సమక్షంలో విచారణ జరపగా, రవీందర్ (51, బేకరీ షాప్, కడిపికొండ) తక్కువ ధరకు గుర్తు తెలియని వ్యక్తుల వద్ద నుండి పొగాకు ఉత్పత్తులు కొనుగోలు చేసి, ఎక్కువ ధరకు విక్రయిస్తూ లాభాలు పొందుతున్నట్టు ఒప్పుకున్నాడు. స్వాధీనం చేసిన ఉత్పత్తుల వివరాలు: అంబర్ పాకెట్స్ - రూ.1,500, ఆర్ఆర్ పాకెట్స్ (స్మాల్) - రూ.140, స్వాగత్ పాకెట్స్ - రూ.1,100, అంబర్ పాకెట్స్ (స్మాల్) - రూ.360, అనర్ పాకెట్స్ (స్మాల్- రూ.400, మొత్తం విలువ రూ.3,500. సదరు నిషేధిత పొగాకు ఉత్పత్తులను పోలీసులు స్వాధీనం చేసుకుని, నిందితుడిపై చట్టపరమైన చర్యలు ప్రారంభించారు. మడికొండ ఇన్‌స్పెక్టర్ కిషన్ మాట్లాడుతూ, ప్రజా ఆరోగ్యానికి హానికరమైన నిషేధిత పొగాకు ఉత్పత్తుల విక్రయంపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## అక్రమ రవాణా పై టాస్క్ ఫోర్స్ భారీ నాలుగు వాహనాల్లో రేషన్ బియ్యం పట్టివేత



**హైదరాబాద్, నవంబర్ 9 (జై భీమ్ న్యూస్):**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పేదలకు పంపిణీ చేయాల్సిన పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ (పీడీఎస్) బియ్యాన్ని అక్రమంగా రవాణా చేస్తున్న ముఠాపై సివిల్ సప్లై శాఖ, టాస్క్ ఫోర్స్ అధికారులు సంయుక్తంగా దాడి చేసి పెద్ద ఎత్తున బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. శనివారం రాత్రి రేగొండ మండలం బాగిర్తిపేట క్రాస్ రోడ్డు వద్ద టాస్క్ ఫోర్స్ అధికారులు నాలుగు వాహనాలను ఆపి తనిఖీ చేశారు. అందులో మొత్తం 97 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం అక్రమంగా రవాణా అవుతున్నట్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఈ ఆపరేషన్‌ను టాస్క్ ఫోర్స్ అడిషనల్ సూపరింటెండెంట్ ప్రభాకర్ రావు పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ దాడిలో సీఐ వసంతకుమార్, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, సివిల్ సప్లై అధికారులు పి. సురేందర్ రెడ్డి, రాజు, వేణు తదితరులు పాల్గొన్నారు. అధికారుల సమాచారం ప్రకారం, గత కొద్ది రోజులుగా కొందరు మోసగాళ్లు రేషన్ బియ్యాన్ని దొంగదారిన ఇతర ప్రాంతాలకు తరలిస్తూ లాభాలు పొందుతున్నారని గోప్య సమాచారం అందింది. అందుకే ప్రత్యేక నిఘా ఏర్పాటుచేసి ఈ ఆపరేషన్ చేపట్టారు. పట్టుబడిన బియ్యాన్ని రంగయ్యపల్లె గ్రామ శివారులోని మారుతి రైస్ మిల్ లో భద్రపరిచారు. అలాగే నాలుగు వాహనాలను రేగొండ పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేశారు. ఈ ఘటనపై అధికారులు మాట్లాడుతూ, పేదల కోసం ప్రభుత్వం అందిస్తున్న పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా చేయడం తీవ్రమైన నేరమని, ఇందులో పాల్గొన్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రస్తుతం అధికారులు బియ్యాన్ని ఎక్కడి నుంచి సేకరించారు, ఎవరికి సరఫరా చేయాలని ప్రయత్నిస్తున్నారు అనే అంశాలపై లోతైన దర్యాప్తు చేపట్టారు.

## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న ట్రైనీ ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ అధికారులు



**వరంగల్, నవంబర్ 9 (జై భీమ్ న్యూస్):**

వరంగల్ నగరంలో విరాజిల్లుతున్న ప్రసిద్ధ శ్రీ భద్రకాళి దేవస్థానాన్ని ఆదివారం ట్రైనీ సివిల్ సర్వీసు అధికారులు దర్శించారు. లాల్‌బహదూర్ శాస్త్రి నేషనల్ అకాడమీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ మరియు సరదార్ వల్లభభాయ్ పటేల్ నేషనల్ పోలీస్ అకాడమీ శిక్షణా కేంద్రాల్లో శిక్షణ పొందుతున్న ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ అధికారుల బృందం వరంగల్ పర్యటనలో భాగంగా భద్రకాళి అమ్మవారి ఆలయానికి విచ్చేసింది. ఆలయ ప్రాంగణానికి చేరుకున్న ట్రైనీ అధికారులను ఆలయ సూపరింటెండెంట్, ధర్మకర్తలు, అర్చక వర్గం ఘనంగా స్వాగతం పలికారు. తర్వాత వారు అమ్మవారి గర్భగుడిలోకి వెళ్లి విశేష దర్శనం చేసుకున్నారు. అర్చకులు వేదమంత్రోచ్ఛారణల మధ్య పూర్ణకుంభ స్వాగతం పలికి, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ట్రైనీ అధికారులు అమ్మవారికి పుష్పాంజలి సమర్పించి, దేశ ప్రజల శ్రేయస్సు, అభివృద్ధి కోసం ప్రార్థించారు. ఈ సందర్భంగా వారు ఆలయ చరిత్ర, నిర్మాణ వైభవం, హన్మకొండ%-%వరంగల్ జంటనగరాల ఆధ్యాత్మిక ప్రాధాన్యతపై వివరాలు ఆసక్తిగా తెలుసుకున్నారు. ఆలయ సూపరింటెండెంట్ విజయ్ మాట్లాడుతూ, భద్రకాళి అమ్మవారి దర్శనం పొందడం ప్రతి భక్తుడికి ఆధ్యాత్మిక శాంతిని అందిస్తుందని, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే సివిల్ సర్వీసు అధికారులు అమ్మవారి ఆశీస్సులు పొందడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. తర్వాత ఆలయ అధికారులు ట్రైనీ అధికారులకు ప్రసాదం, అమ్మవారి చిత్రపటం మరియు స్మారక చిహ్నాలు అందజేశారు. ఈ సందర్శనలో వారితో పాటు జిల్లా అధికారులు, దేవాదాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు. ట్రైనీ అధికారులు మాట్లాడుతూ, భద్రకాళి దేవస్థానం నిర్మాణం, సరస్సు పరిసర సౌందర్యం అద్భుతంగా ఉందని, తెలంగాణ సాంస్కృతిక, ఆధ్యాత్మిక వారసత్వాన్ని దగ్గరగా చూసే అవకాశమొచ్చిందని అభిప్రాయపడ్డారు. భద్రకాళి సరస్సు పరిసరాల్లో వారు కొన్ని క్షణాలు గడుపుతూ ఫోటోలు దిగారు. ఆలయ అభివృద్ధి, పర్యాటక సదుపాయాల మెరుగుదలకు తీసుకుంటున్న చర్యలను వారు ప్రశంసించారు.

## కాలువలో కొట్టుకుపోయిన లారీ డ్రైవర్ శ్రీకాంత్

**మంచిర్యాల, నవంబర్ 9 (జై భీమ్ న్యూస్)**

మంచిర్యాల జిల్లా రాజీవ్‌నగర్‌కు చెందిన ఈటె శ్రీకాంత్ అనే లారీ డ్రైవర్ విషాదకర రీతిలో మృతి చెందాడు. చెన్నై నుండి లోడుతో బయలుదేరిన శ్రీకాంత్, గరిడేపల్లి మండలం మర్రికుంట వద్ద సాగర్ ఎడమ కాలువ సమీపంలో లారీ నిలిపి అన్నం వండుకున్నాడు. తర్వాత తోటి డ్రైవర్లు, క్లీనర్లతో కలిసి కాలువ ఒడ్డున కాళ్లు, చేతులు కడుక్కుంటుండగా తనకు ఈత వచ్చు అని చెబుతూ నీటిలోకి దూకిన శ్రీకాంత్ క్షణాల్లోనే కాలువ ప్రవాహానికి కొట్టుకుపోయాడు. సహచరులు వెంటనే ఈ విషయాన్ని పోలీసులకు, స్థానికులకు తెలియజేశారు. గాలింపు చర్యలు ప్రారంభించగా ఇప్పటివరకు శ్రీకాంత్ ఆచూకీ లభించలేదు. స్థానికులు, పోలీసులు కలిసి గాలింపు పనులు కొనసాగిస్తున్నారు.



## ఎల్కతుర్తి-సిద్దిపేట రోడ్డుపై ఘోర రోడ్డు ప్రమాదం

### ఒకరు మృతి, మరొకరికి తీవ్ర గాయాలు





**భీమదేవరపల్లి, నవంబర్ 9 (జై భీమ్ న్యూస్):**

ఎల్కతుర్తి-సిద్దిపేట ప్రధాన రహదారిపై ఆదివారం ఉదయం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం స్థానికులను కుదిపేసింది. వేగంగా వెళ్తున్న టిప్పర్ లారీ ఒక బైక్‌ను ఢీకొట్టడంతో ఈ భయంకర ఘటన చోటుచేసుకుంది. బైక్‌పై ప్రయాణిస్తున్న ఇద్దరిలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి గాయపడిన వ్యక్తిని సమీప ఆసుపత్రికి తరలించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిమిత్తం చర్యలు చేపట్టారు. ప్రమాదం కారణంగా కొంతసేపు రహదారిపై ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. ప్రమాదానికి కారణమైన టిప్పర్ డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ప్రారంభ దర్యాప్తు ప్రకారం, అధిక వేగం మరియు నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమని అధికారులు పేర్కొన్నారు. ఈ ఘటనపై స్పందించిన హనుమకొండ ఏసీపీ పింగిలి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ, ఒక ప్రాణం కోల్పోవడం చాలా విచారకరమని, బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, పోలీసులు ఎల్లప్పుడూ ప్రజల భద్రత, న్యాయం కోసం అహర్నిశలు కృషి చేస్తారని అన్నారు. వేగం ప్రాణం కాదని ప్రతి డ్రైవర్ గుర్తుంచుకోవాలని, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని, నిర్లక్ష్యంగా వాహనాలు నడిపే వారిపై ఎటువంటి కనికరం చూపమని స్పష్టం చేశారు. స్థానిక ప్రజలు మాట్లాడుతూ, ఈ రహదారిపై తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయని, అధికారులు తక్షణమే వేగ నిరోధకాలు (స్పీడ్ బ్రేకర్లు) ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గత కొద్ది నెలలుగా ఇదే ప్రాంతంలో అనేక ప్రమాదాలు చోటుచేసుకున్నాయని, రహదారి భద్రతా చర్యలు తీసుకోవాలని కోరారు. ఏసీపీ ప్రశాంత్ రెడ్డి ప్రజలను ఉద్దేశించి ప్రతి ఒక్కరూ రోడ్డు మీద జాగ్రత్తగా నడుచుకోవాలని, వాహనాలను మితవేగంతో నడపాలని, నిర్లక్ష్యం ప్రాణాలకే ప్రమాదమని సూచించారు. ఈ ఘటనతో ప్రాంతంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. మృతుడి కుటుంబంలో శోకసంద్రం అలముకుంది. పోలీసులు మరిన్ని వివరాలు సేకరిస్తున్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక... మూతపడిన మద్యం దుకాణాలు

జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. మంగళవారం (నవంబర్ 11) పోలింగ్ జరగనున్న నేపథ్యంలో అధికార యంత్రాంగం కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టింది. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు నియోజకవర్గ వ్యాప్తంగా ఆదివారం నుంచే కఠిన ఆంక్షలు అమల్లోకి తెచ్చింది. ఎన్నికల ప్రచారం ఆదివారంతో ముగియడంతో, అధికారులు శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా నియోజకవర్గ పరిధిలోని అన్ని మద్యం దుకాణాలను మూసివేశారు. ఆదివారం నుంచి మంగళవారం సాయంత్రం 6 గంటల వరకు వైన్ షాపులు, కల్లు దుకాణాలు, రెస్టారెంట్లు, క్లబ్బులు, స్టార్ హోటళ్లలోని బార్లు తెరుచుకోవని అధికారులు స్పష్టం చేశారు. మళ్లీ నవంబర్ 14న ఓట్ల లెక్కింపు సందర్భంగా ఆ రోజు ఉదయం నుంచి కౌంటింగ్ ప్రక్రియ ముగిసే వరకు కూడా మద్యం అమ్మకాలపై నిషేధం కొనసాగుతుందని తెలిపారు. ఎక్సైజ్ చట్టం 1968, సెక్షన్ 20 ప్రకారం ఈ ఉత్తర్వులు జారీ చేశారు. అదేవిధంగా, నియోజకవర్గంలో 144 సెక్షన్ విధించారు. దీని ప్రకారం, పోలింగ్ కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలో ఐదుగురి కంటే ఎక్కువ మంది గుంపులుగా చేరడంపై నిషేధం ఉంటుంది. ఓట్ల లెక్కింపు రోజున బహిరంగ ప్రదేశాల్లో టపాసులు కాల్చడం కూడా నిబంధనలకు విరుద్ధమని అధికారులు హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

జై భీమ్ POWER OF PEOPLE

# ‘ది గర్ల్ ఫ్రెండ్’ నా హృదయంలో నిలిచిపోయే సినిమా

## అను ఇమ్మాన్యుయేల్



రష్మిక మందన్న ప్రధాన పాత్రలో నటించిన ‘ది గర్ల్‌ఫ్రెండ్’ చిత్రంలో కీలకమైన దుర్గ పాత్ర పోషించిన నటి అను ఇమ్మాన్యుయేల్, ఈ సినిమా తన హృదయంలో ఎప్పటికీ ప్రత్యేకంగా నిలిచిపోతుందని అన్నారు. ఈ చిత్రం విడుదలైన సందర్భంగా, చిత్ర యూనిట్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక భావోద్వేగపూరితమైన పోస్ట్ చేశారు. “ది గర్ల్‌ఫ్రెండ్ నాకు ఎప్పుడూ ప్రత్యేకమే. దుర్గ పాత్ర నిడివి తక్కువే అయినా, అది నాకు అరుదుగా లభించే ఒక పరిపూర్ణమైన సంతృప్తిని ఇచ్చింది. ఆ పాత్రలో ఒక నిశ్శబ్దమైన బలం ఉంది. మాటల కన్నా మౌనంతోనే ఎక్కువగా మాట్లాడే తత్వం అది. ఆ పాత్రకు జీవం పోసే క్రమంలో, నాలో నేను కూడా ఒక కొత్త కోణాన్ని కనుగొన్నాను” అని అను తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ఇంత ముఖ్యమైన పాత్రకు తనను నమ్మినందుకు దర్శకుడు రాహుల్ రవీంద్రన్‌కు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. “మహిళల పాత్రలను ఇంత నిజాయతీగా, లోతుగా రాసినందుకు మీకు ధన్యవాదాలు. ఈ పాత్రలో నటించేటప్పుడు మీరు అక్షరాలా నా చేయి పట్టుకుని నడిపించారు. మీతో ప్రతి సంభాషణా ఎంతో అద్భుతంగా అనిపించింది” అని రాహుల్‌ను ఉద్దేశించి రాశారు. ఈ చిత్రంలో కథానాయికగా నటించిన రష్మిక మందన్నపై కూడా అను ప్రశంసలు కురిపించారు. రష్మిక ఆప్యాయత, నిజాయతీ సెట్‌లో ప్రతి క్షణాన్ని గుర్తుండిపోయేలా చేశాయని చెబుతూ, “నువ్వు ఎప్పుడూ అన్నింటిలోనూ ఉత్తమమైనది పొందాలి” అని ఆమెను అభినందించారు. హీరో దీక్షిత్ శెట్టితో పాటు ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణులకు కూడా ఆమె ధన్యవాదాలు తెలిపారు. మహిళల భావోద్వేగాలను, పోరాటాలను తెరపైకి తీసుకొచ్చే చిత్రాన్ని నిర్మించిన నిర్మాతలకు, దుర్గ పాత్రకు తనను సూచించినందుకు కృతజ్ఞతలు చెప్పారు. సినిమాటోగ్రాఫర్ కృష్ణన్ వసంత్ పనితనాన్ని ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ, “నేను ఏ సినిమాలోనూ ఇంత అందంగా కనిపించలేదు సర్. మీరు క్లైమాక్స్‌ను చిత్రీకరించిన విధానం అద్భుతం” అని కొనియాడారు. చివరగా, ప్రేక్షకులకు ధన్యవాదాలు తెలుపుతూ, “మీ ప్రేమ నన్ను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. మీరు దుర్గ పాత్రను, ఈ కథను ఆదరించిన తీరు చూస్తుంటే, మనం ఎందుకు ఈ పని చేస్తున్నామో గుర్తుకువస్తోంది. కొన్ని పాత్రలు తెరపై చిన్నవిగా కనిపించినా, అవి హృదయాలపై చెరగని ముద్ర వేస్తాయి. ఎప్పటికీ రుణపడి ఉంటాను” అని అను ఇమ్మాన్యుయేల్ తన పోస్ట్ ముగించారు.





# చిరంజీవికి క్షమాపణ చెప్పిన రామ్ గోపాల్ వర్మ

సంచలన దర్శకుడు రామ్ గోపాల్ వర్మ మెగాస్టార్ చిరంజీవికి క్షమాపణలు తెలిపారు. తెలుగు సినిమా గతిని మార్చిన ‘శివ’ చిత్రం రీరిలీజ్ సందర్భంగా చిరంజీవి ఆ సినిమాపై, తనపై ప్రశంసలు కురిపిస్తూ ఓ వీడియో విడుదల చేయగా, దానిపై వర్మ స్పందించారు. “తెలియకుండా మిమ్మల్ని ఎప్పుడైనా బాధపెట్టి ఉంటే నన్ను క్షమించండి” అంటూ ఆయన ట్వీట్ చేశారు. చిరంజీవి గొప్ప మనసును ఈ సందర్భంగా కొనియాడారు. వివరాల్లోకి వెళితే.. అక్కినేని నాగార్జున హీరోగా రామ్ గోపాల్ వర్మ దర్శకత్వంలో 1989లో వచ్చిన కల్ట్ క్లాసిక్ ‘శివ’ నవంబర్ 14న థియేటర్లలో గ్రాండ్‌గా రీరిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో, మెగాస్టార్ చిరంజీవి ‘ది పంచ్ ఆఫ్ శివ’ పేరుతో విడుదలైన డాక్యుమెంటరీ వీడియోలో తన అభిప్రాయాలను పంచుకున్నారు. ‘శివ’ ఒక సినిమా కాదని, అదొక విప్లవమని చిరంజీవి అభివర్ణించారు. ఆ సినిమా చూసినప్పుడు షాకింగ్ గా అనిపించిందని, తెలుగు సినిమాకు కొత్త ఒరవడి సృష్టించిందని కొనియాడారు. ముఖ్యంగా సైకిల్ చైన్ లాగే సన్నివేశాన్ని ఇప్పటికీ మర్చిపోలేనని, అదొక కల్ట్ సీన్‌గా తన మనసులో నిలిచిపోయిందని గుర్తుచేసుకున్నారు. నాగార్జున నటనలోని తీవ్రత, అమల, రఘువరన్‌ల పాత్రలు సినిమాకు ప్రాణం పోశాయని అన్నారు. ఈ సినిమా నేటి తరం కూడా చూడాలని, అప్పట్లోనే ఎంత ఆధునికంగా తీశారో తెలుసుకోవాలని చిరు ఆకాంక్షించారు. ఈ కల్ట్ క్లాసిక్ వెనుక ఉన్న ముఖ్యమైన వ్యక్తి రామ్ గోపాల్ వర్మేనని చిరంజీవి అన్నారు. ఆయన విజన్, కెమెరా యాంగిల్స్, సౌండ్ ప్రజెంటేషన్ అద్భుతంగా ఉన్నాయని ప్రశంసించారు. “చెన్నైలో సినిమా చూశాక, ఆయన్ను అభినందించడానికి పూల బొకే పంపడమే కాకుండా, ఫోన్ చేసి మాట్లాడాను. ఆ యువ దర్శకుడే తెలుగు సినిమా భవిష్యత్ అని ఆ రోజే అనిపించింది” అని చిరంజీవి గుర్తుచేసుకున్నారు. చిరంజీవి చేసిన ఈ ప్రశంసల వీడియోకే రామ్ గోపాల్ వర్మ స్పందిస్తూ... గతంలో నా ప్రవర్తన పట్ల మనస్ఫూర్తిగా క్షమాపణలు తెలుపుకుంటున్నాను అంటూ ట్వీట్ చేశారు.





# బిగ్ బాస్ హౌస్‌లో ఊహించని ట్విస్ట్.. స్వయంగా వైదొలిగిన రాము

ప్రముఖ రియాలిటీ షో బిగ్ బాస్ తెలుగు సీజన్ 9లో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. 9వ వారం ఎలిమినేషన్ ప్రక్రియ ఉత్కంఠగా సాగుతున్న తరుణంలో, కంటెస్టెంట్ రాము రాథోడ్ స్వచ్ఛందంగా షో నుంచి వైదొలిగారు. ఈ వారం అత్యల్ప ఓట్లు పోలైన సాయి శ్రీనివాస్ ఎలిమినేట్ అవుతాడని అందరూ భావిస్తున్న సమయంలో రాము నిష్క్రమణ పెద్ద ట్విస్ట్‌గా మారింది. గత కొన్ని వారాలుగా రాము ఆటలో చురుకుగా పాల్గొనడం లేదు. నామినేషన్లలో వాదనలకు దిగకుండా, తానే వెళ్ళిపోతానంటూ డల్‌గా ఉంటున్నాడు. ఈ క్రమంలో శనివారం ఎపిసోడ్‌లో హోస్ట్ నాగార్జున ఇదే విషయాన్ని ప్రస్తావించారు. కుటుంబ సభ్యులు గుర్తొస్తున్నారా అని అడగ్గా, రాము తనదైన శైలిలో పాట రూపంలో సమాధానమిచ్చాడు. ‘బాధయితోందే యాదిలో మనసంతా.. మస్తు బరువైతోందే అమ్మ యాదిలో మనసంతా’ అంటూ భావోద్వేగానికి లోనయ్యాడు. “చిన్నప్పుడు మా అమ్మానాన్న పని కోసం వేరే ఊరికి వెళ్లారు. దాదాపు 5-6 ఏళ్లు వారికి దూరంగా ఉన్నాను. ఇప్పుడు జీవితంలో అంతా కుదురుకుంది. వారిని చూసుకుందామనుకునే సమయంలో మళ్లీ ఇన్ని రోజులు దూరంగా ఉన్నాను” అని రాము తన ఆవేదనను వ్యక్తం చేశాడు. అతని మానసిక పరిస్థితిని అర్థం చేసుకున్న నాగార్జున, బిగ్ బాస్ గేట్లు తెరవాలని ఆదేశించారు. బయటకు వెళ్లే అవకాశం ఇవ్వగా, “వెళ్తాను సర్” అని రాము చెప్పడంతో అతని ప్రయాణం ముగిసింది. ప్రస్తుతం 9వ వారం నామినేషన్స్‌లో సంజన, సుమన్ శెట్టి, భరణి, కల్యాణ్, రాము, సాయి శ్రీనివాస్, తనూజ ఉన్నారు. శుక్రవారం రాత్రితో ముగిసిన ఓటింగ్ ప్రకారం సాయి శ్రీనివాస్ చివరి స్థానంలో నిలిచాడు. అయితే, రాము సెల్ఫ్ ఎలిమినేట్ కావడంతో ఈ వారం మరొక ఎలిమినేషన్ ఉంటుందా లేదా అనే దానిపై సందిగ్ధత నెలకొంది. చాలావరకు రాము నిష్క్రమణతో ఈ వారం ఎలిమినేషన్ ప్రక్రియ ముగిసే అవకాశం ఉందని, దీంతో సాయి శ్రీనివాస్ సేఫ్ అయినట్లేనని తెలుస్తోంది.